

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 9 ఫిబ్రవరి 2025 పేజీలు 11


# సమస్యలన్నీ సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళా

## అవన్నీ ...త్వరలో పరిష్కారమవుతాయి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాల కాలంగా అపరిష్కృాఎతంగా నెలకొన్న సమస్యలన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టికి తీసుకుని వెళ్ళానని, అవన్నీ అతి త్వరలో పరిష్కా రం కాబోతున్నాయని మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు. శనివారం గౌతంనగర్ డివిజన్ పరిధి లోని మల్లికార్జున్ నగర్ కు చెందిన పలువురు బాధితులు, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ సహాయంతో ఎమ్మెల్యేను కలిసి, యుఎల్ సీ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూ లంగా స్పందించినఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బాధితులకు కొండంత భరోసానిచ్చారు. మల్లికార్జున్ నగర్ లో దశాబ్దాల కాలంగా అపరిష్కృాఎతంగా నెలకొన్న యుఎల్ సీ సమస్య పరిష్కారానికి తన శాయశక్తులా కృాఎషి చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవలే ఈ సమస్యను తాను, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టికి తీసుకుని వెళ్ళా నని, వినతిపత్రం కూడా సీఎం కు అందచేసి నట్లు ఎమ్మెల్యే తెలి పారు. దీనికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిం చి, 118 జీవోలో సవరణలు చేసి మల్లికా ర్జున నగర్ లోని యుఎల్ సీ సమస్యను పరిష్కరి ద్దామన్నారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, బాధి తులకు వివరించారు. త్వరలో మీ సమస్య పరిష్కారం కాబో తోందని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా మల్కాజిగిరి నియోజకవర్గం లోని 9 డివిజన్ లలో నెలకొ న్న దీర్ఘకాలిక సమస్యలన్నింటిని సీఎం దృాఎష్టికి తీసుకుని వెళ్ళటం జరిగిందన్నారు. దశల వారీగా ఆయా సమస్యలు కూడా పరిష్కా రమవు తాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, బాధితు లు అచ్యుతరావు, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, పసుమర్తి శేషు బాబు, వాసుదేవరావు, దత్తా త్రేయ, మల్లికార్జున్ నగర్ కాలనీ వాసులు పలువురు పాల్గొన్నారు

# వివి నగర్ కమ్యునిటీ హాల్ ప్రారంభం

## నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం కమ్యునిటీహాల్‌ను శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్ చేతుల మీదుగా సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు శ్రీ వివేకానంద నగర్



సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లి శ్రీనివాస్ రావును తన సీట్‌లో కూర్చోబెట్టి అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, జనరల్ సెక్రటరీ, పిల్లి తిరుపతి, సత్యం, రోణంకి జగన్నాథం, జాహిద్ షరీఫ్ బాబా, సంజీవ్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, బ్రహ్మం, శ్రీనివాస్ రెడ్డి, టి.లక్ష్మి, అమ్ములు, అన్ని బస్తీల అధ్యక్షులు, మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వివినగర్ ప్రజలు పాల్గొన్నారు.

# మాల మేధావుల కుట్రలకు మాంగ్ కులస్తులు బలయ్యారు

- మాదిగలను, మాంగ్‌లను వేరు చేయవద్దు
- అక్తర్ కమిషన్ దళితుల మనోభావాలను గుర్తించలేదు
- 59 కులాలలో ఏ రంగంలో కూడా దళితుల మధ్య సమానత్వం లేదు
- నేతకాని కులస్తులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలి
- మాదిగల జనాభాను తగ్గించేందుకే మాంగులను విడదీశారు
- ప్రత్యేక గ్రూపు కోరేవారికి అండగా ఉంటా
- మాంగ్ కులస్తులను గ్రూప్ బి లో చేర్చాలి.
- చట్ట రూపము దాల్చే లోపు కులాలకు స్వేచ్ఛనివ్వాలి
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : షమీం అత్తర్ కమిషన్ దళితుల మనోభావాలు ఆకాంక్షలు పరిగణలోకి తీసుకోకుండా మాల మేధావుల కుట్రలకు తలొంచి, వర్గీకరణలు దోచుకున్న వారికే పెద్ద పీట వేసిందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృాఎష్ణ మాదిగ ఆరోపించారు. అందులో భాగంగానే భాష వేరైనా వృాఎత్తి ఒక్కటిగానే బతుకుతున్న మాంగ్ కులస్తులను మాదిగల నుండి వేరుచేసి తమ జనాభాను తక్కువగా చూపే కుట్రలకు తెరలేపిందని అభిప్రాయపడ్డారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో మాంగ్ కులస్తులకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాంగ్ కులస్తుల ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కాంబ్లే బాలాజీ మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృాఎష్ణ మాదిగ, పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని తో కలిసి మాట్లాడరు. .. విద్యా, ఉద్యోగ రంగంలో వెనుకబాటుకు గురైన మాంగ్ కులస్తులను గ్రూప్ బి లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్నికి డిమాండ్ చేశారు. మహారాష్ట్ర నుంచి వై అయిన మాంగ్ లు ఉమ్మడి ఆదిలాబాద్ , నిజామా బాద్ జిల్లాల్లో నివసిస్తున్నారని అన్నారు. వీరి ఆర్థిక వెనుక బాటును దృాఎష్టిలో పెట్టుకొని గతంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన క్రమంలో మాంగు కుల స్తులు మాదిగల తో పాటు గ్రూపు బి లో ఉన్న విష యాన్ని గుర్తు చేశారు. జస్టిస్ షమీం అక్తర్ కమి షన్ ఎస్సీ వన్, ఎస్సీ లో అసమానతలు ఉన్నాయి

మిగతా 2లో

# బి.ఆర్.ఎస్ నాయకులపై మధు యాష్కి ఆరోపణలు హేయం

- మచ్చలేని నాయకుడు, అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే అనుచరులు భూ కబ్జాలు అనడం విడ్డూరం
- నిజాయితీకి, నిబద్ధతకు నిదర్శనం ఎమ్మెల్యే అభిమానులు
- ఆరోపణల నిరూపణకు ఎల్బీనగర్ సెంటర్‌లో బహిరంగ చర్చకు రావాలి
- బి.ఆర్.ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ సవాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులు, అభిమానులు చెరువులు,కుంటల కబ్జాలకు పాల్పడుతున్నారంటు టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి కన్వీనర్ మధు యాష్కి గౌడ్ ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని బి.ఆర్.ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ పేర్కొన్నారు. నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు నిదర్శనంగా ఎమ్మెల్యే అనుచరులు, అభిమానులు ఉంటారని అలాంటి వారిపై నిజామాబాద్ నుంచి ప్రజలు తిరస్కరిస్తే ఎల్బీనగర్‌కు వచ్చిన మదు యాష్కి ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. హుడా చైర్మన్‌గా, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎల్బీనగర్‌నియోజకవర్గంలోని ప్రతి కాలనీ వాసుల గుండెల్లో అభివృద్ధి ప్రధాతగా గూడు కట్టుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, అభివృద్ధి ప్రధాత అయిన దేవిరెడ్డి మచ్చలేని నాయకుడని అలాంటి నాయకుడు, అనుచరులు, అభిమానులపై ఆరోపణలు చేస్తే ప్రాపగండ పెరిగి ప్రభుత్వంలో పదవి సంపాదించాలనే సంకల్పంతో మధు యాష్కి గౌడ్ లేని పోని ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఎమ్మెల్యే అభిమానులు, అనుచరులు చెరువులు, కుంటల కబ్జాలకు పాల్పడ్డారన్న మధు యాష్కి చేసిన ఆరోపణలు రుజువు చేయడానికి ఎల్బీనగర్ సెంటర్‌లో బహిరంగ చర్చకు రావాలని శనివారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చింతల రవికుమార్ సూచించారు. నిజామాబాద్ ప్రజలు ఛీ కొడితే ఎల్బీనగర్‌కు వచ్చిన యాష్కి లేని పోని విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. అసలు ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారు, ఎక్కడ వసూళ్లకు పాల్పడుతున్నారో ముందు మధు యాష్కి తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ ఉపాధ్యక్షులు గాండ్ల ఆనంద్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న గుట్టపై మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్

హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని ఉన్న పురాతనమైన శివాలయం ను సందర్శిస్తూ వీరన్నగుట్ట పై పాదయాత్రగా చుట్టూ ఉన్న పరిసరాలను శివరాత్రి పర్వదిన వేల సంఖ్యలో దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులుతో కలసి జిహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి శనివారం పరిశీలించాలి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన దేవాలయ స్థలములను మనం అందరం కలిసి అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి దేవాదాయ శాఖ నుండి వస్తున్న నిధులతో మరియు చుట్టుపక్కల ఉన్న కాలనీ వారి ధన,వస్తువు మరియు ఇతర సహాయ సహకారాలతో అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దామని అన్నారు. గత సంవత్సరం ఏర్పాట్లు చేసుకునే విధంగానే గుట్ట పైకి వాహనాలతో పైకి ఎక్కే విధంగా ఏర్పాట్లు, దర్శనానికి వచ్చే భక్తులకు టెంట్లు మరయు రాత్ర సమయంలో విద్యుత్ దీపాల వెలిగించుకుందామని, ఈ సంవత్సరం కూడా ఏర్పాట్లను జిహెచ్ఎంసి,కరెంట్,పోలీస్ మరయు వివిధ శాఖలతో సంబంధిత అధికారులకు తెలియజేసి శివరాత్రి పండుగ పర్వదిన రోజున భక్తి పారాయణతో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని ఆహ్లాదకరంగా, ఆనందంగా ఉపవాస



దీక్షను జరుపుకుందామన్నారు. అదేవిధంగా అందరం తమ వంతు సహాయంతో ముందుకు వచ్చి కలిసి మెలిసి ముందుకు వెళ్తూ ప్రాచీనమైన ఆలయాన్ని మన ప్రాంతంలో ఉన్న ఆలయాన్ని ఇంకా అద్భుతంగా అభివృాఎద్ధి పథంలో తీసుకువెళ్లవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరన్న గుట్ట శివాలయం నిర్వాహకులు శివ దీక్షా స్వాములు స్వాతి రెసిడెన్సి, అంజలి రెసిడెన్సీ, శ్రీ షిరిడి సాయి కాలనీ, శివం హిల్స్ కాలనీ, పవనగిరి కాలనీ, చండేశ్వరి కాలనీ,లక్ష్మి భవాని కాలనీ, ఇతర కాలనీవాసులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాల మేధావుల కుట్రలకు మాంగ్ కులస్తులు బలయ్యారు

**మొదటి పేజి తరువాయి :**కాబట్టే ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది . ఆ రిపోర్టుకు సమాన్యాయం చేయకుండా, కొన్ని అభివృాఎద్ధి జరిగిన కులాల గ్రూపులో పంబాల, మన్నే కులాలను చేర్చడం న్యాయం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే మాదిగలతో ఉన్న కులాలను వేరే గ్రూపులలో వేయడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. మాదిగల జనాభా తగ్గించి రిజర్వేషన్ల శాతం తగ్గించాలని కుట్రలో భాగంగా జస్టిస్ షమీం రిపోర్టును కొంత మంది మాల మేధావులు గుంపుగా తయారై తయారు చేశారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాము చేసే సూచనలు తక్షణమే అమలు చేయాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం 15 లక్షల జనాభా ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు, 32 లక్షల జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఏ లో పంబాల, మన్నే కులాలను తీసుకొచ్చి డి గ్రూపులో చేర్చాలని .. ఏ గ్రూపులో డక్కలి, బేడ బుడగ, జంగం వంటి కులాలను చేర్చాలని అన్నారు. అలాగే దళితులలో మూడవ అతిపెద్ద కులం లక్షా 33 వేల జనాభాతో ఉన్న నేతకాని, 31 వేల 938 జనాభాతో ఉన్న మహర్ కులాలకు ప్రత్యేక కేటగిరి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఏ ఒక్క కులానికి అన్యాయం జరగకూడదని, ఏ గ్రూపులో చేరాలనే విషయాన్ని ఆయా కులాల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయించాలని కోరారు. ప్రత్యేక గ్రూప్ కోరేవారికి తాను అండగా నిలుస్తానని చెప్పారు. వర్గీకరణ బిల్లు శాసనసభలో చట్ట రూపం దాల్చే లోవు ఆయా కులాలు స్థానిక జిల్లాల కలెక్టర్లు ఎమ్మార్వో ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వాలని తెలిపారు.

తాను ముఖ్యమంత్రి ,మంత్రులు, చీఫ్ సెక్రటరీలను కలిసి లిఖిత రూపంలో తన అభిప్రాయాలను అందజేస్తానని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి దళితుల్లోని 59 కులాలకు సమన్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఇస్మాయిల్ సయ్యద్, మాంగ్ కుల నాయకులు మోరే నర్సింగ్ , సూర్య వంశీ, పండరి వాసుదేవ్ , మధుకర్ మోటేరావ్ , అనిల్, కామ్రే ఉద్దవ్ మేటి సదాశివ్, హనుమంత్, హనుమంతు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అజారుద్దీన్ పుట్టిన రోజు సంబురాలు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్ జన్మదినం సందర్భంగా శనివారం బోరబండ కూడలిలో జరిగిన వేడుకల్లో నగర మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ చేసి చిన్నారులకు, పార్టీ నేతలకు పంపిణీ చేశారు. అనంతరం సుల్తానతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రేస్ పార్టీ నేతలు అజారుద్దీన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి అశోక్ కుమార్, కాసుల మహేష్ గౌడ్, ఆనంద్, దేవేందర్, ఖయ్యూమ్, ఖదీర్, బాలరాజు గౌడ్, శ్రవణ్ , రజాక్, వెంకటేష్ , మున్న, పాష , కృష్ణ , లక్ష్మి నాయక్, రేణుక, వెంకట లక్ష్మి , షన్ను, జరీనా, అలివేలు, మహీదా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డీసీసీ ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:డీసీసీ ఉపాధ్యక్షుడు చుక్క రాజేందర్ జన్మదిన వేడుకలు అమీర్ పేట డివిజనులో ఘనంగా జరిగాయి.డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.డివిజన్ అధ్యక్షుడు ఎస్ఎస్ రావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా చుక్కా రాజేందర్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృాఎష్ణ యాదవ్,నవీన్ రాజ్,పత్రాప్ నాయక్,గోదాస్ నవీన్,గోవింద్ రాజ్,నరేశ్,సాయి గౌడ్,శ్రీవేణి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠం బీజేపీ కైవసం

### అల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ శ్రేనులు సంబురాలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : దేశరాజధాని ఢిల్లీలో భారతీయ జనతాపార్టీ అత్యధిక మెజారిటీతో ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా ఈ విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు, ప్రధాని నరేంద్ర మోదీకి అల్లాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లో నార్లపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. బీజేపీ శ్రేణులు టపాసులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి గొర్రెల సుదర్శన్ ముదిరాజ్, వెంకట్రామిరెడ్డి, ఆంజనేయులు, నాగరాజు గౌడ్, సత్యనారాయణ, వెంకటేష్, జిత్తు బాయ్, కృష్ణ, శ్రీనివాస్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో వాసవీయన్స్ చీటి గ్రూప్ సభ్యుల సమావేశం

### పాల్గొన్న రిటైర్డ్ సిఐడి ఎస్.పి పోలా విజయ్‌కుమార్

### డయాగ్నోస్టిక్ సెంటర్ ఆవశ్యకత గురించి వివరణ

### ఎస్.పిని సత్కరించిన నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని కిన్నెర గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం వాసవి డయాగ్నోస్టిక్ సెంటర్, వాసవీయన్స్ చీటీ గ్రూప్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సి.ఐ.డి ఎస్.పి పోలా విజయ్‌కుమార్ పాల్గొని సమాజానికి వాసవీయన్స్ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. వాసవీయన్స్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా తమ వంతుగా తామంతా నెల వారిగా జమ చేసిన డబ్బులలో కొంత బాగాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం సంతోషించగదగ్గ విషయమన్నారు. సమాజ సేవా కార్యక్రమాలో ముందంజలో ఉండే వాసవీయన్స్ సేవలు ఈ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. మంచి ఆశయంతో ఐక్యమత్యంతో సభ్యులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అడ్ హాక్ కమిటి చైర్మన్ అత్తులూరి మల్లికార్జున్‌రావు, సెక్రటరీ విట్టా ధూరయ్య, విట్టా సాయి మోహన్‌లు రిటైర్డ్ ఎస్.పి పోలా విజయ్‌కుమార్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

## ముజ్తబా హసన్ అస్కారీ ఏఐపీసీ తెలంగాణ ఆరోగ్య విభాగం అధ్యక్షుడిగా నియామకం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముజ్తబా హసన్ అస్కారీ ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సంరక్షణ నిపుణుల విభాగం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అత్యవసర వైద్య సిబ్బంది, గ్రామీణ వైద్యులకు మద్దతు అందించడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ ఉద్యోగాన్ని వదిలి సామాజిక అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన అస్కారీ, పేదలకు ప్రతి సంవత్సరం 6-7 లక్షల మంది సేవలు అందిస్తున్నారు. ఈ నియామకం ద్వారా తెలంగాణ ఆరోగ్య రంగంలో సానుకూల మార్పులు చోటు చేసుకోనున్నాయి.

## అంటువ్యాధులను మించిన జీవనశైలి వ్యాధులు - అపోలో హాస్పిటల్స్ 'ప్రో హెల్త్' సేవలు ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : జీవనశైలితో వచ్చే వ్యాధులు దేశంలో ప్రధాన ఆరోగ్య సమస్యగా మారాయని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి అన్నారు. వీటి ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు 'ప్రో హెల్త్' సర్వీసులను ప్రారంభించామన్నారు. హైదరాబాద్‌లో జరిగిన అపోలో హాస్పిటల్స్ ఎల్సాకాన్ 2025లో దేశ, విదేశాల నుంచి 100కు పైగా ఈసీఎంఓ నిపుణులు పాల్గొన్నారు. అపోలో హాస్పిటల్స్ ఈసీఎంఓ చికిత్సలో అగ్రగామిగా నిలుస్తున్నట్లు, జేసీఐ అంచనాలో ప్రశంసలు దక్కినట్లు డాక్టర్ సుబ్బా రెడ్డి తెలిపారు.

## రెసో దర్పణ్ వార్షికోత్సవం ఘనంగా విద్యార్థుల ప్రతిభకు అవార్డులు




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : పటాన్ చెరువు రెసోనెన్స్ గురుకుల స్కూల్‌లో 'రెసో దర్పణ్' వార్షికోత్సవం ఘనంగా జరిగింది. డీఈఓ ఎస్. వెంకటేశ్వర్లు, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ప్రముఖ రచయిత, నటుడు తనికెళ్ల భరణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించగా, మెరుగైన అకడమిక్ ప్రదర్శనకుగాను అవార్డులు అందించారు. కార్యక్రమంలో రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. పూర్ణచంద్రరావు, తెలంగాణ అకడమిక్ డీన్ విద్యాసాగర్, మార్కెటింగ్ మేనేజర్ మార్కండేయులు, జనరల్ మేనేజర్ మల్లేశ్, జోనల్ ఇన్‌ఛార్జ్ వాణి, ప్రిన్సిపాల్ రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. 1200కి పైగా విద్యార్థులు, కుటుంబ సభ్యులు ఈ వేడుకను ఆనందించారు.

## డాక్టర్.కీవీకి ఘన సత్కారం..




ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్ : సత్కళా భారతి యువకళా వాహిని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కే వీ రమణా చారి 73 వా జన్మ దినోత్సవ వేడుకలు రవీంద్రభారతి లో ఘనంగా జరిగాయి. పుష్పగిరి పీఠాధిపతులు అభినవోద్దండ విద్యా శంకర భారతి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సారిపల్లి కొండలరావు లంకా లక్ష్మీనారాయణ ;సత్య నారాయణ జతదితరులు కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.మామిడి హరికృాఎష్ణ పాల్గొన్నారు.డాక్టర్.కేవీ ని ఘనంగా సత్కరించారు.కళాకారులకు ఇన్స్యూరెన్స్ 500 మందికి పత్రాలను అందించారు.

## డాక్టర్.మసన చెన్నప్ప సాహిత్య ఆవిష్కరణ వేడుక



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ' నేను ఎవరు?'అనే ప్రశ్నతో అద్వైతము, ద్వైతము తాత్విక అన్వేషణలో దైవం,ప్రకృతి శక్తిని మనిషి కనుగొన్నాడని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ పేర్కొన్నారు. భారతీయ తాత్వికదర్శనం గొప్పదని ఆయన అన్నారు. మసనచెన్నప్ప ఈ తాత్వికతను తన రచనల్లో చూపారని ప్రశంసించారు. అంతర్గత, బహిర్గత ప్రపంచం, దానికి అతీతమైన ప్రపంచాన్ని తెలుసుకోవడమే వికాసమని ఆయన అన్నారు. ప్రొ.మసనచెన్నప్ప పుస్తకాల ఆవిష్కరణ సభకు మామిడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.శ్వాస అంశంపై దాని ప్రాధాన్యత, మానవజీవితానికి దానికి గల అనుబంధాన్ని తాత్వికతను డా.వీరపనేని విష్ణురావు వివరించారు.తనకు సాహిత్యమంటే ఇష్టమన్నారు.తెలుగుభాషాభిమానం, సాహిత్యం తనకు ఇష్టమన్నారు. బాలాచారి మాట్లాడుతూ కవిని అభినందించారు.ఆధ్యాత్మికవేత్త , కవి ఆచార్య మసన చెన్నప్ప 70వ పుట్టినరోజును పురస్కరించుకుని 7 సాహిత్యపుస్తకాల ఆవిష్కరణ సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. 70వ వసంతంలో 60పుస్తకాల రచయితగా ఆచార్యుడు కీర్తింపబడటం విశేషం! మసన చెన్నప్ప రచనలు(4)ః సంపూర్ణ యోగదర్శనం, అనుభవ మంజూష వ్యాససంపుటి, సరోజన నవల,ఈశ్వరస్తుతి ధ్యానమంత్రం పుస్తకాలను ఆవిష్కరించారు. పెండ్యాల కిషన్ శర్మ రచన ముక్తాహారం, ధూళిపాళ అరుణ రచించిన మసనచెన్నప్ప సమగ్రసాహిత్యం, డా.జి.నరసింహాశర్మ రచన మసనచెన్నప్ప- పుస్తకాల ఆవిష్కరణ జరిగింది.'ప్రమీలా శక్తిపీఠం విశిష్ట సాహితీపురస్కారం'ను డాక్టర్ బేబి రమణికి ప్రదానం చేసారు.డా.
ఈ వేడుకలో 11మందికి పైగా అతిథులు హాజరయ్యారు. డా.మామిడి హరిక్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బైసాదేవదాసు సభకు అధ్యక్షత వహించారు. తెలంగాణబీసీ కమిషన్ ఛైర్మెన్ నిరంజన్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి , జస్టిస్ .బి.చంద్రకుమార్ ,ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య కడారు వీరారెడ్డి,ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి అతిథులుగా హాజరయ్యారు. ఆచార్యకసిరెడ్డి మాట్లాడుతూ ఆచార్య మసనచెన్నప్ప గొప్ప ఆధ్యాత్మికవేత్త అని మన భారతీయ దర్శనాలపై పట్టు ఉన్న గొప్ప సాహితీవేత్త అని కొనియాడారు.పీఎస్ రాచర్ల రామకృష్ణగుప్త-శ్రీదేవి, డా.బేబి రమణిదంపతులు డా.మసన సాహిత్యపుస్తకాల ముద్రణకు తమ సౌహార్ధతను అందివ్వడం పై డా.మసన కృతజ్ఞతలు తెలిపారు.

## మా నాగార్జునలో బట్టి విధానానికి స్వస్తి- విషయ పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యం

- చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి
- ఘనంగా నాగార్జున మాంటిస్సోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ 11వ వార్షికోత్సవం






కర్మన్ ఘాట్ గాయత్రి నగర్ చౌరస్తాలోని నాగార్జున మాంటిసోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ 11వ వార్షికోత్సవం శనివారం చంపాపేట లోని లక్ష్మా రెడ్డి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృాఎత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గత ఏడాది పదవ తరగతి పరీక్షలలో జీపీఏ 10 పాయింట్లు సాధించిన ఆరు మంది విద్యార్థులకు పది వేల రూపాయల బహుమానము మరియు మెమెంటో ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ మార్కులు సాధించడానికి జవాబులు బట్టీ పట్టించే విధానం కాకుండా బోధనలో విషయ పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మరియు భావవ్యక్తీకరణ పెంపొందించడానికి తమ విద్యాసంస్థలలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. చిన్నారులు ప్రశాంతంగా చదువుకునేందుకు అవసరమైన వాతావరణం తల్లి దండ్రులు తమ ఇంటిలో కల్పించాలని ఆయన కోరారు. చిన్నారులను మొబైల్ ఫోన్ వంటి పరికరాలకు జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని విఠల్ రెడ్డి సూచించారు. సీ బీ ఎస్ ఈ సిలబస్ తో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ న్ను మేడ్చల్ కొంపల్లిలో ప్రారంభించినట్లు విఠల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ సంగమేశ్వర్ గుప్తా, నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ జి రజినీ విఠల్ రెడ్డి, సీఏఓ ఏ. శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ కట్టా రవీందర్ రెడ్డి, ఇంచార్జిలు, అధిక సంఖ్యలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల ప్రధాన లక్ష్యంగా ఎల్లవే ళలా ప్రజలకు అందుబాటులో ఉం టూ వారి సమస్యలను తెలుసుకు ంటూ ఆ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుం టున్నామని కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘం సభ్యులు, మహిళలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృాఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృా ఎషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శుభకార్యాల వేడు కల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT:MALKAJGIRI
O.S. No. 65 of 2025
Between : -
SangeetaV.D/o later Sri R, Vijay Kumar W/o late Sri G. Narayana R/O.H.No.37-65-, jj Nagar Colony Neremeta X Road, Medchal Malkajgiri District Telangana-500094 .... Plaintiff
A N D
1. The Officeof the Madras Regt, AbhilekhKaryalaya Records The madras regiment -pin-900458
2. All concerned....Defendants
Whereas the above-named Plaintiff has filed a Suit to declare that the plaintiff as the legal heir of Deceased Late Sri R, Vijay Kumar and the above case is posted to 24 - 02 - 2025 for appearance.
Hence, if any person/s having any objections/ claims are hereby informed that you shall appear before the above Hon'ble Court on 24.02.2025 at 10.30 AM either in person or through your counsel, failing by which the court would proceed against you in your absence and matter would be heard ex-parte.
// By Order of Court //
Sd/-M/s. CH. Krishnaiah, Advocates office, Plot No.8,Sree Colony, Ramakrishnapuram, Neredmet, X Road,Secunderabad,Telangana-500056,Cell No.8332030158

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిని పరిశీలించిన జర్నలిస్టు నాయకులు







శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మండల పరిధిలోని జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని శనివారం టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు పరిశీలించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో కొంతమంది అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న జర్నలిస్టు నాయకులు శనివారం సదరు భూమిని పరిశీలించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి కృాషితో చందానగర్ లోని సర్వే నెంబరు 174 లో ఒక ఎకరా స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా సదరు స్థలంలో జర్నలిస్టులు ఏడాది క్రితం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శుక్రవారం ఓ వ్యక్తి సదరు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గదినిర్మానం చేపడుతున్నాడని తెలుసుకున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా,ప్రెస్ క్లబ్ నాయకులు వెనువెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలుపుదల చేయించారు. ఈ మేరకు శనివారం ఉదయం స్థానికంగా పర్యటించి జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి సంకల్పంతో సంవత్సరం క్రితమే జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం చందానగర్ సర్వేనెంబర్ 174లో 1 ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్, మట్టి ఫిల్లింగ్ పనులను సోమవారం నుండి అధికారికంగా చేపడుతామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అన్ని శాఖల అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు గౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎండి. ఖదీర్,జర్నలిస్టులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరితంగా సాగిన ఆటో ఎక్స్ పో,

### తరలి వచ్చిన అత్యాధునిక దేశ- విదేశీ కార్లు, బైకులు- సీఆర్ పీఎఫ్ వాహనాలు ప్రత్యేక ఆకర్షణ





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, ప్రమాణ - 2025 రెండవ రోజైన శనివారం ఎలక్ట్రిఫైయింగ్ ఆటో ఎక్స్ పో- ఆటోమేనియాతో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో నగర నలు మూలల నుంచి తరలి వచ్చిన ఆటోమొబైల్ ఔత్సాహికుల తో పాటు విద్యార్థులనూ ఆకర్షించింది. ఆటోమెటివ్ పరిశ్రమలో అత్యాధునిక ఆవిష్కరణ లను చూడటానికి ఆసక్తిగా ఉంది. ఈ ఆటో ఎక్స్ పోకి, సెంట్రల్ రిజర్వు పోలీసు దళం(సీఆర్ పీఎఫ్) వారు ప్రదర్శించిన అత్యాధునిక సాయుధ వాహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ భారీ వాహనం పేలుళ్లు, ల్యాండ్ మైన్ల నుంచి కాపాడుకో గలిగే విధంగా రూపొందించారు. వజ్ర, మినీ వజ్ర వాహనాలతో కూడిన మాక్ డ్రిల్ ప్రేక్షకులను మరింత ఆకర్షించింది. ఈ ఆటో ఎక్స్ పోను మింది. ప్రమాణ -2025 సాంకేతిక,సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులను ఉర్రూత లూగించింది. టెక్ అవగాహన ఉన్న విద్యార్థులు హ్యాకథాన్లు, సాఫ్ట్ వేర్- హార్డ్ వేర్ ప్రాజెక్టు ఎక్స్ పోలలో పాల్గొనగా, సాంస్కృతిక ఔత్సాహికులు ఆకట్టుకునే మాటలు, పొట్టి చిత్రాల పోటీలు, శాస్త్ర ప్రదర్శనలు, ఫ్రీస్టైల్ రాప్ బాటిల్స్, డీజే పోటీలలో పాల్గొన్నారు. ఇవే కాక, విద్యార్థులంతో ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్న బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, మిస్టర్ అండ్ మిసె ప్రమాణ పోటీలలో విరివిగా పాల్గొన్నారు. సినిమాటిక్ మేకప్, స్ప్రే పెయింట్ ఆర్ట్, స్లిమ్ మేకింగ్, ఎమర్జెన్సీ ఇంపాక్ట్ వంటి వాటిలో శిక్షణ కోసం ఈ సందర్భంగా పలు ఆకర్షణీయమైన కార్యశాలలు నిర్వహించారు. ప్రమాణ రెండో రోజు,అత్యుత్తమ క్షణాలలో ఒకటిగా నిలిచిన 9టీన్, వర్ణం బ్యాండ్ ల హై-ఎనర్జీ ప్రదర్శన విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఇక ఆత్మవిశ్వాసం,గాంభీర్యం, ఆకర్షణల ను ప్రదర్శించే అద్భుతమైన ర్యాంప్ వాక్, వేదిక అంటే సహజంగా ఉండే భయాన్ని పోగొట్టడంలో తోడ్పడడమే గాక,ఉత్సాహభరితమైన జనసమూహం ముందు విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించేలా ప్రోత్సహించింది. ఈ వేడుకలు మూడో రోజైన ఆదివారం నిర్వహించే ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, పీఆర్ వో బ్రదర్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం-డీజే నైట్ తో ముగియనుంది.

# పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగకు సత్కారం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృాష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించన సందర్భంగా హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.గైబువల్లి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శనివారం శాలువా, హారం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుతూ ... మందక్రిష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం మాదిగలతో పాటు అణగారిన వర్గాలకు దక్కిన గౌరవమని సంతోషం వ్యక్తం చేశారు. నికార్సైన సామాజిక ఉద్యమ కారునికి దక్కిన గౌరవమని కొనియాడారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లలో ఆరోగ్యశ్రీ పథకంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ఆయన ఉద్యమ ఫలితమేనని గుర్తు చేశారు. మాదిగల సమస్యలతో పాటు ఇతర సామాజిక సమస్యలపై ఆయన చేసిన పోరాటం అభినందనీయమని తెలిపారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ దే నైతిక విజయం

### బీజేపీపై యుద్ధం కొనసాగుతుంది.

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తోపాటు అధికారులు ఆప్ ను అష్టదిగ్బంధనం చేసినా, 43% ఓట్లు సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ దే నైతిక విజయం అని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని, తాము ఓటమి చెందినప్పటికీ దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం వచ్చిందన్నారు. ఆప్ అమలు చేసిన వైద్యం, విద్య, విద్యుత్ విధానాలను బీజేపీ పార్టీ బేషరతుగా అమలు చేయాలనీ అయన డిమాండ్ చేసారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన ఆప్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ .. అక్రమాలు, ఎన్నికల సమయంలో అవకతవకలు, నిరంకుశ విధానాలపై ఆప్ బీజేపీపై యుద్ధం కొనసాగిస్తుందని వెల్లడించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల కోసం భారత్ మాత్రమే కాకుండా ప్రపంచదేశాలన్ని ఎదురు చూశాయని, తాము అధికారం చేపట్టలేకపోయినా నైతిక విజయం ఆప్ దేనని తెలిపారు. తమ పార్టీకి ఓటు చేసిన ప్రజలందరికీ ధన్యవాదులన్నారు. మాజీ సిఎం అరవింద్ క్రేజివాల్, మంత్రులు సుసోడియా, సత్యేంద్ర జైన్ లాంటి ముఖ్యమైన నాయకులను అక్రమంగా జైళ్లలో నిర్భంధించారనీ అన్నారు. ఎన్నికల్లో బిజెపి తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ఢిల్లీలో తాము అవలభించిన వైద్యం, విద్య, విద్యుత్, మంచినీరు సరఫరాకు సంబంధించి సరికొత్త విధానాలను ఢిల్లీతో పాటు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో ఓడిపుటికీ 2029లో ప్రధాన మంత్రి స్థానం లక్షంగా ఆప్ ఫార్టీ పని చేస్తుందని సుధాకర్ వెల్లడించారు. అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ప్రజల కోసం అవిశ్రాంతంగా పని చేసిందని, దేశ రాజధాని యొక్క మొత్తం మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామని, ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కరానికి కృాషి చేస్తుందని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలొ బుర్రా రాములు గౌడ్, జ్వోడ్ షరీఫ్, రహమాన్ షరీఫ్, కొడంగల్ శ్రీనివాస్, అజీమ్ బైగ్, సురేష్, సయెద్ ఇస్మాయిల్, జూహి, అహసన్, తదితరులు పాల్గొన్నారు. .

# నేడు బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్న లంకల దీపక్ రెడ్డి

### శుభాకాంక్షలు తెలిపిన యూసుఫ్ గూడ బీజేపీ సీనియర్ నాయకులు డి లక్ష్మణ్ రెడ్డి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ లంకల దీపక్ రెడ్డి నేడు బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షునిగా బర్కత్ పుర లో బీజేపీ సిటీ ార్యాలయం లో నేటి సాయింత్రం 4 గంటలకు బాధ్యతలు స్వీకరిస్తున్నట్టు యూసుఫ్ గూడ బీజేపీ సీనియర్ నాయకులు డి లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి కు శుభాకాంక్షలు లక్ష్మణ్ రెడ్డి తెలియజేశారు. బిజెపి ని జూబ్లీహిల్స్ లో అభివృాఎద్ధి చేసినట్టే సెంట్రల్ జిల్లలో కూడా పార్టీ ని అభివృాఎద్ధి చేస్తారని పేర్కొన్నారు.

# జలమండలి జిఎంతో సమావేశమైన కార్పొరేటర్..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జలమండలి జనరల్ మేనేజర్ రామకృాఎష్ణ తో శనివారం సమావేశం నిర్వహించారు. డివిజన్లోని పలు ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను వారి పరిశీలనకు తీసుకెళ్లారు. వైజంక్షన్, దత్తాత్నగర్ రోడ్ ,నెంబర్ 6 మరియు ఇతర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ఆయనకు వివరించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి డివిజన్ అభివృాఎద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కృాఎష్ణ కాంగ్రెస్ నాయకులు జక్కి, ప్రియా రాజ్, సందీప్, హితేష్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



## చంపాపేట్ డివిజనలో దశలవారీగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ పరిధిలో అంబేద్కర్ వాడ నందు 09 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా వేయనున్న అండర్ గ్రౌండ్ భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ ప్రారంభ పనులకు కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ఒక ప్రణాళిక ప్రకారం దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.
అలాగే డ్రైనేజీ పైప్ లైన్ వేసిన వెంటనే రోడ్డు నిర్మాణం కూడా చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, రాజేందర్, షబ్బీర్, జిహెచ్ఎంసి ఏ.ఈ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అంజి, అంబేద్కర్ వాడ ప్రెసిడెంట్ సంజన, బస్తీ వాసులు రాజు, నాగరాజు, దేవరాజు, రాముడు, నాలన్న, హుస్సేన్, కృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ దైవ సంరక్షణతో సమానం

**ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు, డా.సిహెచ్ భద్ర**



హైదరాబాద్/ మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ, దైవ సంరక్షతో సమానమని, ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.సిహెచ్ భద్ర అన్నారు. శనివారం సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, ప్రపంచ పర్యావరణ సంస్థ ఉపాధ్యక్షులు, కార్యక్రమ నిర్వహకులు మిట్టపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ఎండ్ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, సిఎస్ఆర్ నిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, దేశ్ముఖ్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేపించిన అనంతరం, వారితో మొక్కలు నాటించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సదస్సులో అమెరికా సంస్థ, గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ, అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థి లోకానికి, ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో, ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తుందన్నారు. సంస్థ స్కూల్ ప్రోగ్రాం డైరెక్టర్ డా.ఏ.జోష్ణ రావు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ బాధ్యత ప్రజలందరిదన్నారు. హెచ్ఎండ్ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ప్రతినిధి హరీష్ మాట్లాడుతూ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకు తమ వంతు తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందన్నారు. దయానంద రావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఉన్న ఆనందం ఉన్నతృప్తి ప్రపంచంలో మరి ఎక్కడ దొరకదన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఈచ్ వన్ టీచ్ వన్, ప్లాంట్ వన్ కార్యక్రమాన్ని 12 సం.ల క్రితం ప్రారంభించామన్నారు. సంస్థ కోశాధికారి రిజ్వాన్ అహ్మద్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం భూతం నుంచి జీవ జాతిని మానవులను సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్, ఆర్.వినోద్ రెడ్డి రామకృష్ణ శంకర్, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల,హెచ్ఎం నాగభూషణం చారి, పాఠశాల కళాశాల లెక్చరర్లు ఉపాధ్యాయులు పాల్గొని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డుతో సర్టిఫికెట్ తో సత్కరించారు.

## వినియోగదారులకు నాణ్యతమైన కూరగాయలు అందించాలి : పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ






కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ లో నువ్వు తెలంగాణ ఏర్పాటుచేసిన ప్యూర్ ఓ నాచురల్ 50వ స్టోర్ ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డిసిపి కే సురేష్ కుమార్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా నాణ్యత ప్రమాణాలతో కస్టమర్ల మన్ననలు పొంది నేడు 50వ స్టోర్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఇలాగే కస్టమర్ల మనల్ని పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్టోర్ నిర్వాహకులు శివరావు, మల్లికార్జున ప్రసాద్ లు మాట్లాడుతూ... 21 సంవత్సరాల నుండి కొనుగోలుదారులకు తాజాగా , నాణ్యత కలిగిన వివిధ రకాల పండ్లు ,కూరగాయలతో పాటు, ఎక్జోటిక్ లోనూ నిత్యవసర సరుకులు పలు రకాలు వినియోగదారులకు అందిస్తున్నామన్నారు.

## లంకల దీపక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన తాత రవి యాదవ్

**▶▶ నేడు బర్కత్ పురలో బీజేపీ సిటీ కార్యాలయం లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్న లంకల దీపక్ రెడ్డి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షునిగా నేడు బాధ్యతలు స్వీకరిస్తున్న జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, బీజేపీ సినియర్ నాయకులు లంకల దీపక్ రెడ్డి కి రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారి, బీజేపీ సీనియర్ నాయకులు తాత రవి యాదవ్ అభినందనలు తెలియ జేసారు. బర్కత్ పుర లో బీజేపీ సిటీ కార్యాలయం లో నేటి సాయింత్రం 4 గంటలకు జరిగే దీపక్ రెడ్డి బాధ్యత తీసుకునే కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు హాజరు కావాలని తాత రవి పేర్కొన్నారు. కష్టపడినవారిని గుర్తించడం లో బీజేపీ ముందుందని, ఇందుకు నిదర్శనమే ఇది అన్నారు. దీపక్ రెడ్డి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసి, జూబ్లీహిల్స్ లో బీజేపీ బలోపేతానికి విశేష కృషి చేశారని, నగరం లో కూడా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి సెంట్రల్ జిల్లాలోనే విభిన్న రీతిలో బిజెపి కార్యక్రమాలు చెయ్యడం లో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ప్రత్యేకమని తాత రవి తెలియజేశారు. రానున్న జిహెచ్ఎంసీ ఎన్నికల్లో బిజెపి ఎక్కువ స్థానాలు సాధించేందుకు ఇప్పటి నుంచి ప్రణాళిక మొదలవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి కి తాత రవి శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు

### మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. శనివారం బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భాజపా విజయోత్సవ సంబరాలకు మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లే జరిగిందన్నారు. ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద విజయం సాధించింది అని అన్నారు. ప్రజాస్వామ్యంలో అవినీతికి స్థానం లేదన్నది మరోసారి రుజువైందన్నారు. దేశమే ముందు అనే వారితో తప్ప 'కుర్చీయే ముందు' అనే వారిని ఓటర్లు నమ్మరని తేలిపోయిందన్నారు. ఢిల్లీ లిక్కర్ సంబంతోనే అక్కడ ఆప్ ఇక్కడ తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోయిందని అన్నారు. అదేవిధంగా విద్యావంతులు, మేధావులు ఆలోచించి వోటు వేసారని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కకపోవడం.. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు. దేశరాధినలో ఇరవై ఏడేళ్ల తర్వాత బిజెపి అధికారంలోకి రావడం పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపిందన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందని ఈ సందర్భంగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, అనీల్, కోటేశ్వరరావు, రాము, బాలనారాయణ, సంతోష్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, అర్జున్, లహరి తదితరులు పాల్గొన్నారు.

## దర్శనం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉత్తర ప్రదేశ్ లోని కాశీ క్షేత్రం లో కాశీ విశ్వ నాథుని దర్శించిన బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మాజీ మహిళా మొర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి. ఆమె తో పాటు వర లక్ష్మి శర్మ, లీలావతి, అభినవ్ శర్మ ఇతరులు కూడా దర్శనం చేసుకొన్నారు.

## కార్యకర్తల సమావేశం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు ముడారపు రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమానికి ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్,ముఠా నరేష్, ఆకుల శ్రీనివాస్,పున్న సత్యనారాయణ,ఎర్రం శ్రీనివాస్ గుప్త,పాశం రవి,జి వెంకటేష్,ఎం దేవయ్య,ఎం డి గౌస్ భాయ్,ఎస్ టి ప్రేమ్,పి రాజకుమార్,ఈ విట్టల్,సి హెచ్ వంశీ,హెచ్ హనుమంతుటి యాదగిరి,పి సుధాకర్,డి శ్రీధర్ రెడ్డి,గడ్డమిది శ్రీనివాస్,బి కిరణ్ కుమార్,వై చంద్ర శేఖర్,ఈ రవిశంకర్ గుప్త,క్యాత శ్రీనివాస్,ఐ కుమారుస్వామి,రచ్చ నరేష్,వి సత్యవర్ధన్,ప్రభాకర్(లడ్డు), సోను,హెూప్ అనీల్,సాయి యాదవ్,ఏ సతీష్,డి హరి యాదవ్,ఎం సాయి వంశి, ముచ్చుకుర్తి పద్మ, తుడుం లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా క్యాలెండరు ఆవిష్కరించారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వలవల నాయుడు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ బిజినెస్ సెల్ అధ్యక్షుడు వలవల నాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వలవల నాయుడిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వారిలో పవన్, కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందం - చిరునవ్వులను విస్తరించేందుకు 'ముస్కాన్', ముందుకు నడిపిస్తున్న హిమాలయ వెల్‌నెస్

## స్మైల్ ట్రైన్ ఇండియా స్వచ్ఛంద సంస్థతో కలసి చేపట్టిన కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి) : ప్రముఖ వెల్నెస్ బ్రాండ్ అయిన హిమాలయ వెల్నెస్ కంపెనీ, ముస్కాన్ 2025 అనే తన కార్యక్రమం ద్వారా ఆనందాన్ని విస్తరించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. 2016లో ప్రారంభ మైనప్పటి నుండి కూడా ముస్కాన్ కార్యక్రమం చీలిక పెదవి, అంగిలితో జన్మించిన పిల్లల జీవితాలను మార్చడానికి అంకితం చేయబడింది. ఇది వారికి కొత్త చిరునవ్వులను మాత్రమే కాకుండా విశ్వాసం, ఆశతో నిండిన భవిష్యత్తును అందిస్తుంది. చీలిక సమస్యలపై దృష్టి సారించడానికి సంబంధించి ప్రపంచంలో అతిపెద్ద ఎన్జీఓ అయిన స్మైల్ ట్రైన్ భాగస్వామ్యం తో చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపుతూనే ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా చేర్చుకున్న ప్రతి బిడ్డకు సంకోచంలేకుండా నవ్వడానికి, మాట్లాడటానికి,కలలు కనేందుకు అవకాశం లభించేలా చేసింది. ముస్కాన్‌దేశ వ్యాప్తంగా 2000 పైగా ఉచిత చీలిక పెదవి శస్త్రచికిత్సలకు మద్దతు ఇచ్చింది. దేశంలో 600పై జిల్లాలకు తన పరిధిని విస్తరిస్తోంది. చీలిక సమస్యలపై సమగ్ర సంరక్షణను అందించడం ద్వారా, హిమాలయ వెల్నెస్ కంపెనీ చీలిక సమస్య ఉన్న ప్రతి బిడ్డకు వారు తగిన చికిత్సను పొందేలా చూసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి హిమాలయ వెల్నెస్ రాబోయే రెండు నెలల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా విస్తృతమైన అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. శనివారం హైదరాబాద్లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో ఇది ప్రారంభించింది.పెదవి, అంగిలి చీలిక పరిస్థితుల గురించి అవగాహన పెంచడం, ఉచిత శస్త్రచికిత్సల కోసం రిజిస్ట్రేషన్లను రూపొందించడం,ఈ రాష్ట్రాల మారుమూల ప్రాంతాలకు చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. 9.17 కోట్ల జనాభాతో,తెలుగు రాష్ట్రా లతో పాటు దేశంలో ఐదవ అత్యధిక జనాభా కలిగిన ప్రాంతాన్ని సూచిస్తాయి. ప్రతి సంవత్సరం, ఈ రాష్ట్రాల్లో సుమారు 2,400 మంది పిల్లలు చీలిక పెదవి, అంగిలితో జన్మిస్తున్నారు. ఇది 1.3 లక్షల మంది చీలిక ప్రభావిత జనాభాకు దోహదం చేస్తోంది. విస్తృత ప్రచారం ద్వారా,జీవితాన్ని మార్చే చీలిక శస్త్రచికిత్సలు అవసరమయ్యే మరింత మంది పిల్లలను గుర్తించి మద్దతు ఇవ్వాలని హిమాలయ వెల్నెస్ ఆశిస్తోంది. హిమాలయ వెల్నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ,లిప్ కేర్ విభాగంలో గుర్తింపు పొందిన సంస్థగా, చిరునవ్వు పిల్లల జీవితంపై చూపే తీవ్ర ప్రభావాన్ని మేం అర్థం చేసుకున్నాం. ముస్కాన్ మాకు ఒక కార్యక్రమం మాత్రమే కాదు జీవితాలను మార్చడానికి ఇది హృదయ పూర్వక నిబద్ధత. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో పునరుద్ధరించబడిన ఆనందం, ఆత్మవిశ్వాసాన్ని చూడటం దాని పరిధిని మరింత విస్తరించాలనే మా దృఢ సంకల్పాన్ని మరింత పెంచింది. చిరునవ్వు అనేది ఆనందానికి సార్వత్రిక చిహ్నం. ఈ కార్యక్రమం ద్వారా, చీలిక పెదవి ఉన్న ప్రతి బిడ్డకు వారికి తగిన సంరక్షణ లభించేలా చూసుకోవడానికి మేం అంకితభావంతో ఉన్నాం అన్నారు. ఈ ఆశయం మా బ్రాండ్ దార్శనికత – 'ప్రతి ఇంట్లో ఆరోగ్యం,ప్రతి హృదయంలో ఆనందం 'తో లోతుగా అనుసంధానించబడి ఉంది. దేశ వ్యాప్తంగా పిల్లలకు మరిన్ని చిరు నవ్వులను తీసుకురావడానికి మేం అవిశ్రాంతంగా కృషి చేస్తూనే ఉంటాం అన్నారు. 2016 నుండి కూడా హిమాలయ వెల్నెస్ కంపెనీ చీలిక సమస్యపై దృష్టి పెట్టడానికి సంబంధించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్జీఓ అయిన స్మైల్ ట్రైన్ ఇండియాతో కలిసి పనిచేస్తోంది.ఇది పేద పిల్లలకు 100% ఉచిత చీలిక శస్త్రచికిత్సలు మరియు శస్త్రచికిత్స అనంతర సంరక్షణను అందిస్తుంది.




ప్రీమియం లిప్ కేర్ ప్యాక్ ప్రతి కొనుగోలు పై ₹ 5 విరాళంగా హిమాలయ సంస్థ చీలిక శస్త్రచికిత్సల కోసం ఇస్తుంది. ఇది ఈ లక్ష్యం పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.స్మైల్ ట్రైన్ ఆసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, రీజినల్ డైరెక్టర్ మమతా కారోల్ చీలిక సమస్య సత్వర చికిత్స ప్రాముఖ్యత ను నొక్కి చెప్పారు: చీలిక పరిస్థితి పిల్లల తినడానికి, శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది కలిగిస్తుంది. మాట్లాడే సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది. ఇది తరచుగా సామాజిక కళంకం, ఒంటరితనానికి దారి తీస్తుంది. భారత దేశంలో ఏటా సుమారు 35,000 మంది పిల్లలు చీలిక పెదవి లేదా అంగిలితో జన్మిస్తున్నారు. సకాలంలో చీలిక శస్త్రచికిత్స, సమగ్ర సంరక్షణ పిల్లల రూపాన్ని మార్చడమే కాకుండా దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది. అంతిమంగా వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. ముస్కాన్ కార్య క్రమం ద్వారా హిమాలయ వెల్నెస్తో మా భాగస్వామ్యం ఈ సమస్యపై అవగాహన పెంచడంలో, భారతదేశం అంతటా పిల్లలకు ఉచిత, జీవితాన్ని మార్చే చీలిక శస్త్ర చికిత్సలను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు.హిమాలయ వెల్నెస్ కంపెనీ శాశ్వత సానుకూల మార్పును సృష్టించడం ,భారతదేశం అంతటా ఎక్కువ మంది పిల్లలు నమ్మకంగా నవ్వే అవకాశం ఉండేలా చూసుకోవడం అనే న లక్ష్యంలో సుస్థిరంగా ఉంది.

# జాగృతిలో విద్యార్థులకు అవగాహన సదస్సు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణ గూడ జాగృతి కాలేజ్ బి కాం ,బి బి ఎ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రీసెర్చ్ మెథడాలజీ ప్రాజెక్టు రూపకల్పన కోసం శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ అఫ్ కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఐ. శేఖర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని,విద్యార్థులకు ప్రాజెక్టుల ప్రాధాన్యత ,నైపుణ్యాల అభివృద్ధి,కామర్స్ మరియు మేనేజ్మెంట్ విద్యార్థులకు పెరుగుతున్న ఉద్యోగ అవకాశాల పై విలువైన సమాచారం అందించారు. అంతే కాకుండా ప్రాజెక్టు రూపకల్పన కోసం కావాల్సిన సమాచార సేకరణ,విశ్లేషణ,నివేదిక రూపొంది ంచడానికి అవసరమైన మెళకువలు విద్యార్థులకు వివరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ. ఎస్.రెడ్డి ప్రసంగిస్తూ తమ కళాశాల విద్యార్థులకు నాణ్య మైన విద్యనుఅందించి అవసరమైన సదుపాయాలను కల్పిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డిగారు మాట్లాడుతూ బి.కాం ,బి బి ఎ విద్యార్థులు తమ విజ్ఞానాన్ని, టెక్నాలజీ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని,ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పుణికి పుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లోకళాశాల డైరెక్టర్లు శశికిరన్ రెడ్డి,నీతా రెడ్డి, కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ మధుసూదన్,బి బి ఎ హెడ్ మేఘా చంద్ర న, అధ్యాపకులు అరవింద్, రాగిణి, ఏ.ఓ. శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు

# దేశం బాగుండాలి అంటే బిజెపి ఉండాలి

## కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో లిక్కర్ స్కామ్ లో నిర్దోషినని బిజెపి కక్షపూరితంగా జైల్లో పెట్టారని, ఢిల్లీ ప్రజలు ఎన్నికల్లో గెలిపించి నిర్దోషిగా పెడతారు అని ప్రచారం చేసిన ఢిల్లీ ప్రజా కోర్టులో దోషిగా కేజ్రీవాల్ కు తీర్పునిచ్చారు అని బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. ఢిల్లీ సార్వత్రిక ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో గెలిచినా సందర్భంగా బిజెపి నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తప్పు చేసిన వారు ప్రజల నుండి తప్పించుకోరు అని ఢిల్లీ ఎన్నికలే నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మూడోసారి డక్కౌట్ అయ్యి చరిత్రను తిరగారాసుకుంది అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసించటం లేదని మరొక్కసారి రుజువయ్యింది అన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ గా ప్రజలు ఆలోచన చేస్తున్నారు అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలు చిత్తశుద్ధితో ఉన్నారు అన్నారు. దేశం బాగుండాలి అంటే బిజెపి ఉండాలి అని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు. అందుకే మోడీ అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారు అన్నారు. త్వరలో పూర్తిస్థాయి కాషాయ భారత్ గా అవతరించబోతుంది అన్నారు.

## స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్న బీజేపీ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం సంతోషకరమని హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుతూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, వెంకటేష్, మల్లేష్, మనీలా శాంతికుమార్, కవిత, శాంతికుమార్, అభిషేక్ యాదవ్, నందు, నర్సింగ్ గౌడ్, రంజిత్, మీర్జా, భాను ప్రసాద్, నరహరి, మీసాల సాయి, కార్తీక్, సీతారాం, అర్జున్ సింగ్, శేఖర్ యాదవ్, ఎ. నవీన్, అనిల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం



రాంనగర్ డివిజన్ లోని బాగ్ లింగంపల్లిలో మురుగు నీటి పైపు లైనుల పనులను ప్రారంభించిన రాంనగర్ కార్పొరేటర్ కె రవి చారి తో కలిసి పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ సుందరయ్య పార్క్ ఎదురుగా 9 లక్షలు, ఫ్యాక్టరీ లైన్లో 6 లక్షల 10 వే లు మొత్తం పదిహేను లక్షల పదివేల రూపాయల అందరూ ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఈ కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్,బాబులు వెంకటకృష్ణ, ముందుగొండ మురళి, కళ్యాణ్ నాయక్, రమేష్ రెడ్డి, కూరగాయల శ్రీనివాస్, టీవీ రాజు, సత్యనారాయణ,గండు వెంకటేష్, పోస్టర్ శ్రీను,బీజేపీ నాయకులు గడ్డం నవీన్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో విజ్ఞాన ప్రదర్శన (నాలెడ్జ్ ఎక్స్‌పో)








జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ నగర్ శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన( నాలెడ్జ్ ఎక్స్పో )కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఎంపీ సెర్టిఫైడ్, పిఎంఐ యూఎస్ఏ గౌరవ్ బన్సాల్ , పాఠశాల చైర్ పర్సన్ భవాని శంకర్, శిరీష శంకర్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ కి సంబంధించి ఎన్నో కొత్త కొత్త పరిశోధనలు చేసి ఉత్సాహాన్ని కలిగించారు. సైన్స్ ఒక్కటే కాదు యుఎన్ఓ కి సంబంధించి విద్యార్థినీ విద్యార్థులు చక్కటి ప్రదర్శన ఇచ్చారు. తెలుగు, ఇంగ్లీష్ ,హిందీ భాషకు సంబంధించిన విజ్ఞానాన్ని ప్రదర్శించారు. కరాటే, యోగ , ఏరోబిక్ ,స్కాట్స్ అండ్ గైడ్స్ ఆర్ట్ గ్యాలరీ, ఫుడ్ కి సంబంధించి విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు. పిల్లల్లో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి యాజమాన్యం ఎంతో కృషి చేసింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ప్రశంసించారు.

# ఘనంగా డాక్టర్ కేవీ పుట్టినరోజు వేడుకలు..




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి 73వ పుట్టినరోజు వేడుకలు మాసబ్‌ట్యాంక్ కేవీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వివిధ కళాసంస్థలు, స్వచ్ఛంధసంస్థల ప్రతినిధులు గుదిబండి వెంకటరెడ్డి, వీవీరాఘవరెడ్డి ,సంజయ్, పాలపర్తి సంధ్యారాణి,రఘుశ్రీ, రామచంద్రరావు,రవిశాస్త్రిలతో పాటు నగరంలోని సాంస్కృతిక పాత్రికేయులు, కళాకారులు, గాయనీ గాయకులు,భూదేవి తదితరులు హాజరై డా.కేవీని ఆత్మీయంగా సత్కరించారు.గాయకుడు మోహన క్రిష్ణ పాల్గొన్నారు. పాటలు పాడారు. శుభాకాంక్షలను తెలిపారు. పూలబోకేలు, శాలువాసత్కారాలు, వేదమంత్రాల మధ్య డా.కేవీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. డా.కేవీ దంపతులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. దివ్యాంగులకు ఈ సందర్భంగా కిట్స్‌ను అందించారు.

# సత్తా చాటిన భారత పారాసైక్లిస్టులు




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : హైదరాబాద్, ఫిబ్రవరి 2025: థాయ్‌లాండ్‌లో జరిగిన ఆసియా రోడ్ పారాసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత పారాసైక్లిస్టులు అద్భుత విజయాలు సాధించారు. భారత్ నాలుగు పతకాలు కైవసం చేసుకుని అంతర్జాతీయ వేదికపై సత్తా చాటింది. మహిళల సీ2 విభాగంలో జ్యోతి గడేరియా స్వర్ణ పతకం గెలుచుకున్నారు. అర్షద్ షేక్, ప్రశాంత్ అర్కల్ రజత పతకాలు, జలాలుద్దీన్ అన్సారి కాంస్య పతకం సాధించారు. ఈ విజయాల్లో కోచ్ ఆదిత్య మెహతా మార్గదర్శకత్వం, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మద్దతు కీలకమైంది. భారత పారాథ్లెట్లు 2028 పారాలింపిక్స్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహనా నడకను నిర్వహించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్

### జెండాను ఊపి వాక్ థాన్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఫిబ్రవరి 4 వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినాన్ని పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారు నెలంతా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉదయం క్యాన్సర్ వాక్ థాన్ నిర్వహించారు. సరిగ్గా ఉదయం 6 గంటలకు హాస్పిటల్ ఆవరణలో వాఖ్ థాన్ ప్రారంభమైంది. పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి వాక్ థాన్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 25 సంవత్సరముల క్రితం తాను హైదరాబాదులో డి సి పి గా పని చేసే సందర్భంగా ప్రారంభోత్సవతాన్ని జరుపుకున్నదని గుర్తు చేసుకొన్నారు. నాటి నుండి నేటి వరకూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ విజయవంతంగా 25 సంవత్సరములు పూర్తి చేసుకొని దినదినాభివృద్ధి చెందిందని అన్నారు. నేడు పలు రకములైన కాలుష్యాల కారణంగా నేడు మనం తింటున్న ఆహారం కూడా కాలుష్యరహితమని చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ ఎవరికైనా ఎపుడైనా రావచ్చని అందుకే రాకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అనంతరం కార్యక్రమంలో సీఈఓ డా. కె




కృష్ణయ్య మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి మాసమంతా పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీంతో పాటూ హాస్పిటల్ 25 సంవత్సరములు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా రోగులకు సదుపాయాలను అందుబాటులోనికి తీసుకొని వస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఏటా నిర్వహించే ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరంతో పాటూ ఈ సంవత్సరం మహిళలలో ఎక్కువగా కనిపించే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) నివారణకు ఉపయోగపడే ప్రత్యేక వ్యాక్సిన్ ను ఆడపిల్లలు, మహిళలకోసం అత్యంత తక్కువ ధరకు అంటే కేవలం 1500 లకు మాత్రే అందిస్తున్నామని ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరపు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ థీమ్ యూనైటెడ్ బై యూనిక్యూ ను ప్రస్థావిస్తూ ప్రతి వ్యక్తి క్యాన్సర్ వ్యాధి వచ్చినపుడు ప్రత్యేకంగా స్పందిస్తారనే విషయాన్ని గుర్తించుకొని చికిత్స లేదా ఇతరత్రా సహాయం అందించాలనే విషయాన్ని ప్రముఖంగా గుర్తుంచుకోవాల్సి ఉంటుందన్నారు. పలు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్న ఈ వాక్ థాన్ హాస్పిటల్ ఆవరణ నుండి ప్రారంభమైన నడక వడివడిగా జూబ్లీ చెక్ పోస్టుకు చేరుకొని తిరిగి హాస్పిటల్ అవరణలో ముగిసింది. ఈ కార్యక్రమంలో డా. ఫణి కోటేశ్వర రావు, డా. కల్పనా రఘునాథ్ లతో పాటూ పలువురు వైద్యులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు, పలువురు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 14న, రాష్ట్ర బంద్ : మాల మహానాడు. వి ఎల్. రాజు

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు పూనుకోవడాన్ని నిరసి స్తూ ఈనెల 14న తెలంగాణా రాష్ట్ర బంధుకు, మలహానాడు పిలుపునిచ్చింది. జాతీయ మాల మహానాడు కార్యవర్గ సమావేశంలో, జాతీయ అధ్యక్షుడు డా. వి ఎల్ రాజు తెలంగాణ లోని మాలల కు పిలుపు నిచ్చారు. సమావేశం లో అయన మాట్లాడుతూ, రాజ్యాంగ మౌలిక సూత్రా లను సుప్రీం కోర్టు, రాష్ట్ర ప్రభుత్వం విస్మరిం ఛాయన్నారు. ఈ సందర్బంగా ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్టు న్యాయవాది. వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఎస్సి ల్లో సంచారజాతులు లేవని, అవి బీసీ కులాల్లో ఉన్నాయని, లేని జాతులకు ఎస్సి రిజర్వేషన్ లు ఎలా ప్రభుత్వం కేటాయించిందో తెలియాలన్నారు. వర్గీకరణపై, జస్టిస్ షమీర్ అక్తర్ నివేదికను ఆమో దించే ముందు, రాష్ట్ర ప్రభుత్వం, రాజ్యాంగ నిబంధనలు పాటించలేదన్నారు, జాతీయ ఎస్సి కమిషన్ ను, ఆర్టికల్ 338 ప్రకారం సంప్రదించకుండా, ఏక పక్షంగా ఎస్సి వర్గీకరణ కు పూనుకు న్నారని విమర్శించారు. ఆర్ ఎస్ ఎస్ అజెండాను అమలుచేయడం లో భాగంగా, భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మంద కృష్ణ మాదిగ కుట్రలు పన్ని, సామాజిక, రాజకీయ కుట్రలకు పాలుపడి మాదిగ కులస్థుల కు అత్యధికముగా రిజర్వేషన్ 9 శాతం కేటాయింపచేసుకుని, మాలలను తక్కువ జనాభా గా చూపి, మాలజాతిని అణిచి వేయడానికి సిద్ధం అయ్యారన్నారు. ఎస్సీ ల జాబితాలో మాదిగ. మాల కులాలకు ప్రత్యేకంగా ఉప కులాలు లేవని వడ్లమూరి గుర్తు చేస్తూ, 59 కులాలు ఎస్సీ జాబితా లో స్వతంత్ర గా ఉన్నాయన్నారు.జస్టిస్ షమీర్ అక్తర్ ఇచ్చిన నివేదిక అంతా మాదిగ పక్షం వైపు ఉందని ఆరోపించారు. సమ న్యాయం లేదన్నారు. 57 కులాలకు రిజర్వేషన్ లు కేటాయించకుండా, కేవలం మాదిగ. మాల ఉప కులాలు గా వర్గీకరణ చేసి మిగతా 57 కులాలకు కేటాంపుల్లో అన్యాయం చేసారన్నారు. గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాల్లో మాలలను అడ్డుకోవడానికి, రోస్టర్ పాయింట్ కేటాయించారన్నారు.ఎస్సీ వర్గీకరణ పూర్తి స్థాయి లో మాదిగ లకు మేలుచేస్తూ, 58 కులాల కు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ద్రోహం చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడ్డారని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం కాలరాచిందని. రాజ్యాంగం నిబంధనలను అవమానం చేసినందున. ఈ నివేదిక ను అమలు ను నిలుపుదల చేయాలని కోరుతూ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. వి. ఎల్.



రాజు తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. మాల కులాల ఓటు తో గెలిచిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం. అదే మాలల ను నమ్మించి మోసం. దగా. ద్రోహం చేసారని ప్రకటించారు. మాలల భవిషత్ ను దెబ్బతీసి బానిసలుగా మార్చుకోవడానికి మనువాద పాలకులు. పార్టీ లు పునుకున్నరన్నారు. జరిగిన అన్యాయం పైన తెలంగాణ లోని యావత్ మాల జాతి రేవంత్ రెడ్డి సర్కార్ పైన తిరుగుబాటు కు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు లేదంటే బానిసత్వం తప్పదన్నారు. మాలలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ను. రేవంత్ రెడ్డి ని తెలంగాణ లో బొంద పెట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ మీడియం సమావేశం లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు మాట్లాడుతూ.. కోల్పోయిన హక్కులను సాధించికోవడానికి యావత్ మాల జాతి పోరాటం చేయాలని.. ఈ నెల 14 న నిర్వహించే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని.. పెద్ద ఎత్తున నిరసన చేపట్టాలని.. సీఎం రేవంత్ రెడ్డి. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి. రాష్ట్ర మంత్రుల దిష్టి బొమ్మలను దహనం చేయాలని. వారిని అడ్డుకొని నిరసన తెలపాలని పిలుపు ఇచ్చారు. మాల మంత్రులు. మ్మెల్యే లు సీఎం రేవంత్ రెడ్డి కి పాలేరు లు గా మారిపోయారన్నారు. సొంత జాతి కి వెన్నుపోటు పొడిచారాని,వర్గీకరణ ను అడ్డుకుంటామని నమ్మించి మోసం చేసిన మాల ప్రజా ప్రతిని దులను నిలదీయాలని పిలుపు ఇచ్చారు. మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవేందర్ రావు. అల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి నరేష్.
దళిత బహుజన పార్టీ %ఐదీూ% నగర నాయకులు చిపర్తి సుబ్బారావు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుంగా. జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# 12న 10మంది కార్టూనిస్టులకు నగదు బహుమతుల ప్రదానం : జీవీఆర్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి 74వ జన్మదినోత్సవ వేడుకలను ఈనెల 12న బుధవారం సా.6గంటలకు త్యాగరాయగానసభ ప్రధాన ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి వీవీ రాఘవరెడ్డి ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. హాస్యానందం కార్టూన్ పోటీలలో బహుమతి పొందిన కార్టూన్ విజేతలు 10మందికి ఒక్కక్కరికి రూ.3వేల చొప్పున నగతు పురస్కారాలను అందజేస్తామన్నారు. డా.కేవీరమణాచారి, పి.రామకృష్ణ(రైల్వే), డా.చల్లా రాజశేఖర్‌రెడ్డి, లంక లక్ష్మీనారాయణ, డా.రామరాజు శ్రీనివాసరావు, నిర్మలాప్రభాకర్, పి.రాము, బొమ్మన నరసింహారావు అతిథులుగా పాల్గొంటున్నారు. కార్టూన్ విజేతలు వీరే–అరుణ్, గోపాలకృష్ణకామేశ్, కశ్యప్, లేపాక్షి, మోహన్‌కుమార్, నాగిశెట్టి, ప్మ, శేషిరెడ్డి, కుస్మిత లకు బహుమతులను అందజేస్తారు. పెద్దూరి వెంకటరమణ కార్యక్రమ సమన్వయం చేస్తారు. నిర్మలాప్రభాకర్ నాట్యగురువు( కనకదుర్గ నృత్యవిభావరి డైరెక్టర్) శిష్యబృందంచే నృత్య విభావరి నిర్వహించనున్నారు. ఈమేరకు గుదిబండి వెంకటరెడ్డి, వీవీ రాఘవరెడ్డిలు తెలిపారు.

# తప్పుల తడకగా...'సమగ్ర కుల గణన సర్వే'

## మల్కాజిగిరిలో...బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో... నిరసన దీక్ష





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 'సమగ్ర కుల గణన సర్వే' నివేదిక తప్పుల తడకగా ఉందని ఆరోపిస్తూ శనివారం మల్కాజిగిరి లో బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దీక్షను చేపట్టారు. బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన దీక్షను చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ నిర్మాత టి.రాజు మాట్లాడుతూ...ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే తప్పుల తడక గా ఉందని బిసి వర్గాల ను తక్కువ చేసి చూపారని ఆరోపించారు. బీసీలు అధిక జనాభా కలిగి ఉండి, సామాజి క ఆర్థిక రాజకీయ రంగాలన్నింటిలో నిర్లక్ష్యా నికి, వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. బీసీలందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించేందుకు పాలకు లపై సమర శంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కామల్ల ఐలన్న మాట్లాడుతూ... రాష్ట్రంలో బీసీ జనాభా అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, అడుగడుగునా బీసీలకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. విద్యా, ఉపాధి, రాజకీయ తదితర రంగాల్లో ఎదగ లేకపోతున్నారన్నారు లెక్కించాల్సింది బీసీలను కాదని ఓసీ జనాభా అని, ఓసి జనాభా ఎంత ఉంటే రిజర్వేషన్లు అంత కల్పిస్తామన్నారు. సాయంత్రం 3 గంటలకు బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు వీకే మహేష్ ముది రాజ్ హజరై, దీక్షలో కూర్చున్న వారికి నిమ్మ రసం తాగించి, వీరి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, కార్యదర్శిలు చేకూరి రామ్మోహన్, కాసర్ల నాగరాజు, ఉడుత నవీన్, జోగు శ్రీనివాస్, బి.దశరథ్, సిహెచ్ వెంకటయ్య, పిట్టల భాస్కర్, భాగ్యలక్ష్మి, పేపర్ శ్రీను, సంతోష్ కుమార్, కుమ్మరి రాజు, బాలచందర్ గౌడ్, పి.సత్యనారాయణ రజక, సంపత్ రజక తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల విషయంలో ప్రజలను ప్రభుత్వం మభ్యపెడుతుంది

## -కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రేషన్ కార్డులు మంజూరు విషయంలో ప్రజలను ప్రభుత్వం మభ్యపెడుతుందని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అన్నారు. శనివారం రోజున ఉదయం రేషన్ కార్డుల అప్లికేషన్ క్లారిటీ కోసం సీతాఫలమండిలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం రోజున రాత్రి కొత్త రేషన్ కార్డులు కోసం మీసేవ కేంద్రాల దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించి శనివారం ఉదయం వరకే రేషన్ కార్డు సంబంధించిన వెబ్‌సైట్‌ను నిలిపివేసిందని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిన్న రాత్రి విడుదల చేసిన సర్క్యులర్ చేసి మేము ప్రజలకు సమాచారం ఇవ్వగా వారి ఈ రోజు మీ సేవ కేంద్రాల వద్దకు వెళ్ళగా వెబ్‌సైట్ నిలిపివేసిందని తెలుపారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్ కి ఏమి విలువ ఉన్నట్లు అని ఆమె విమర్శించారు. ప్రభుత్వం ఒక సర్క్యులర్ పంపినప్పుడు దానికి కట్టుబడి ఉండాలని అన్నారు. మళ్ళీ ఇప్పుడు ప్రజా పాలనలో పెట్టిన అప్లికేషన్ పరిగణలో తీసుకుంటామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి కొత్త ఏం కాదని ఆమె ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుల విషయంలో తొందరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

# కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానం స్ఫూర్తిదాయకం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారత స్వాతంత్రోద్యమం, చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోనూ తెలుగు నాట తలెత్తిన సకల సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఉద్యమాలలోనూ, నిర్ణయాత్మక పాత్రను నిర్వహించిన మహోద్యమం భారత కమ్యూనిస్టు ఉద్యమం అని పలువురు కమ్యూనిస్టు నాయకులు, ప్రముఖులు అన్నారు. మట్టి మనుషులను మహా నాయకులుగా, సామాన్యులను అసమాన్యులైన ఉద్యమకారులుగా తీర్చిదిద్దిన అన్నారు. ప్రతి ఉద్యమము ఎగుడు దిగుడులను, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పీడిత ప్రజల పక్షాన నిర్విరామంగా పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానం స్ఫూర్తిదాయకం అని వక్తలు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులూ కందిమళ్ళ ప్రతాపరెడ్డి రచించిన రెండు గ్రంథాల ఆవిష్కరణ సభ ప్రముఖ విప్లవకవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నిఖిలేశ్వర్ అధ్యక్షతన హైదరాబాద్ లో శనివారం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ఉద్యమ ప్రస్థానం గ్రంథాన్ని మానవ హక్కుల నాయకులు ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆవిష్కరించారు. విప్లవాల విప్లవం గేయ సంపుటిని సుప్రసిద్ధ సాహిత్య పరిశోధకులు, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కె.శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి అతిధులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి, కలవేణ శంకర్, ప్రముఖ కవి విమర్శకులు ఏటుకూరి ప్రసాద్, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు నరహరి, మాజీ ఎం ఎల్ ఎ మానం ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొపెసర్ జి. హరగోపాల్ మాట్లాడుతూ మతోన్మాద ఫాసిజం, సామ్రాజ్యవాద ప్రపంచ సంక్లిష్ట సామాజిక నేపథ్యంలో నేటి తరానికి ప్రజాస్వామిక విలువలు, లౌకిక సంప్రదాయం ఆవశ్యకతను తెలియజేయాలని అభిప్రాయపడ్డారు. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఉద్యమాలలో పాటలు నిర్వహించే పాత్రను వివరించిన ప్రతాపరెడ్డిని అభినందించారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ నిర్వహించిన సభ ప్రారంభంలో ప్రజా నాట్యమండలి గాయకుడు పల్లె నరసింహ గానం చేసిన ప్రతాపరెడ్డి గారి పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. తొలుత నిఖిలేశ్వర్ అధ్యక్షపన్యాసం చేస్తూ తొంబై ఏళ్లు పూర్తి చేసుకున్న కందిమళ్ల ప్రతాపరెడ్డి సాహిత్య కృషిని వక్తలు అభినందించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, సామాజికవేత్తలు, సాహితీవేత్తలు, కళాకారులు పలువురు పాల్గొన్నారు.

# వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

## డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సరిత



చార్మినార్, మేజర్ న్యూస్: మహానగర పాలక సంస్థ సర్కిల్ 9 చార్మినార్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగ వంతంగా సాగుతుందని ఆ సర్కిల్ డి ఎం సి సరిత తెలిపారు. చార్మినార్ సర్కిల్ 9 పరిధిలో 80'000 పైచిలుకు ఇందిరమ ఇండ్లకు దరఖాస్తులు రాగా అందులో 60 వేలకు పైగా దరఖాస్తులు గతంలో పూర్తి చేశామని ప్రస్తుతం కేవలం ఎనిమిది శాతం దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని త్వరలో రెండు రోజుల్లో దరఖాస్తులను పరిశీలన పూర్తి చేస్తామని ఆమె తెలిపారు సర్కిల్ పరిధిలో ఏడు డివిజన్లో 58 మంది సిబ్బంది తమ బృఎందాల తో ద్వారా ఇవి పరిశీలించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఇందిరమ్మండ్ల సర్వే నిచ్పాక్షి తంగా నిర్వహిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. రానున్న రెండు రోజుల్లోనే పూర్తిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పూర్తి చేస్తామని ఆమె వెల్లడించారు. త్వరలో ఉన్నతాధి కారులు ఆదేశాల మేరకు వార్డు సభలను ఏర్పాటు చేసి అర్హులైన వారిని వివరా లను వెల్లడిస్తామని ఆసభలోనే రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల ను కూడా అందించేందుకు తమ వంతు కృఎషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

# పార్క్‌ను పరిశీలించిన కార్పోరేటర్ ప్రభుదాస్



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ ను శనివారం స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరిరకాల స్థానంలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పార్కును అభివృఎద్ధి పరిచేందుకు తగిన చర్యలు చేపడతాన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగారావు,వర్క్ ఇన్స్ పెక్టర్ చారి,స్థానిక నాయకులు చారి,రామకృఎష్ణ,బాలనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు మేలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పేదలు మెరుగైన వైద్య చికిత్స పొందేందుకు 'సీఎంఆర్ఎఫ్' దోహదపడుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి బాల సరస్వతి నగర్ కు చెందిన శరన్ ఎవెలిన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీశ్ గౌడ్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, శరన్ ఎవెలిన్ చేత సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించి రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన సహాయ నిధి ద్వారా రెండు లక్షలు మంజూరు చేశారు. సంబంధిత ఎల్ఓసి పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ ఎన్. జగధీశ్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారు కుటుంబ సభ్యు లకు అంద జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక భరోసానిస్తుం దన్నారు. అర్హులైన పేదలు మెరుగైన వైద్య చికిత్స కోసం 'సీఎంఆర్ఎఫ్' ను వినియో గించుకోవాలని కోరారు. తమ ధీనస్థితి తెలుసుకుని వైద్య చికిత్స కోసం సహాయం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు వెంకన్న, నీలం సతీష్, తుపాకుల జనా ర్ధన్, ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్ కాలనీలో ఘనంగా నాట్య విశారద ఆంధ్ర సాంబమూర్తి జయంతి ఉత్సవం

- సాంబమూర్తి కళా సేవలను కొనియాడిన వక్తలు
- ఉత్సవ కార్యక్రమంలో భక్త చింతామణి నాటక ప్రదర్శన
- కళాకారులు, పెద్దలను సత్కరించిన నిర్వాహకులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయం ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం వారిచే దర్శక విశారద స్వర్గీయ ఆంధ్ర సాంబమూర్తి 81వ జయంతి ఉత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రముఖ నటులు జడ్జి కృష్ణమూర్తి, యం.ఎస్.కె ప్రభు, ఏ. నాగగోపాల్‌రావు, వి. హనుమంతరావు, శ్రీ గణేష్ దేవాలయం తరుపున పి.వి.కె సోమయాజులు, సంస్కార భారతి తరపున ఉదయ్ కుమార్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని ఆంధ్ర సాంబమూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నాటక రంగానికి, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్యకు, వేద భూమికి వారు చేసిన సేవలను, వారు రచించిన నాటకాలను వారి యొక్క జీవిత విశేషాలను కొనియాడారు. ప్రతి సంవత్సరం ఆంధ్ర సాంబమూర్తి జయంతి సందర్భంగా కళాకారులను సత్కరించే ప్రక్రియలో ఈ సంవత్సరం ఉదయ్‌కుమార్, ప్రఖ్యాత నటులు, గాయకులు, సంస్కార భారతి సాంస్కృతిక విభాగానికి తెలంగాణ ప్రాంత ప్రతినిధి, సంస్కార భారతి విజయవాడ ప్రధాన కార్యదర్శి హార్మోనిష్టు, నంది అవార్డు గ్రహీత జొన్నలగడ్డ శ్రావణ్‌కుమార్‌ను సత్కరించారు. జయంతి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సంస్కార భారతి ఉభయ తెలుగు రాష్ట్రాల వారు, శ్రీ రామక్రిష్ణ నాట్య మండలి నిజాంపేట అండ్ విజయవాడ బృందం వారు ప్రదర్శించిన భక్త చింతామణి నాటకంలోని పురాణం, దామోదర నీతి బోధ ఘట్టాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకొని ఆలరించింది. నాటకానికి దర్శకత్వం వహించి బిల్వ మంగళ పాత్ర పోషించిన జొన్నలగడ్డ జగన్మోహన్‌రావు ను అందరు అభినందించారు. దామోదరుడు పాత్ర ఫోషించినటువంటి కార్యక్రమం వ్యాఖ్యత, నిర్వాహకులలో ఒకరుగా వ్యవహరించిన వి. సూర్యప్రకాష్ నటనను అందరు గొప్పగా కొనియాడారు. సంగీతం అందించినటువంటి జొన్నలగడ్డ శ్రావణ్‌కుమార్, పులగడ్డ మంగపతిరావు, గంధం రాజేశ్వరిని, నాగేశ్వర్‌రావును, డోలక్ వాయించిన బ్రహ్మంను పవన్‌లను ఈ సందర్భంగా నిర్వాహకులు సన్మానించారఉ. నాటకంలో నటించిన నటీ నటులందరిని సంస్కార భారతి తరుపున ముఖ్య అతిధిగా పాల్గొన్న సిరిపురపు అప్పారావు, ఉదయ్‌కుమార్, కళాకారులను, శ్రీ గణేష్ దేవాలయం వారు అందించిన శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పి.వి.కె సోమయాజులు మాట్లాడుతూ గణేష్ దేవాలయంలో ఇటువంటి కార్యక్రమం జరగడం దాన్ని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. ఆంధ్ర సాంబమూర్తి జయంతి గతంలో వేదభూమి, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్యలు నిర్వహించేవి అని నేడు ఆ సమాఖ్యలు ఆ సంస్థల ప్రేరణతో వనస్థలిపురం భక్త సమాజం ఈకార్యక్రమం నిర్వహించడం తమ అదృష్టమని దర్శక విశారద ఆంధ్ర సాంబమూర్తి జయంతి చేయడం ఒక సాహసం అంటు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కె.వి శేషాచలపతి, కామేశ్వర్‌రావు, జైపాల్‌రెడ్డి, పుండరీకాక్షుడు, బిటి ప్రసాద్, బసవయ్య, కె.వై చారి, మొవ్వ బాబూరావు, దుర్గాప్రసాద్, రవిశర్మ, ప్రసాద్, మల్లాది, చౌదరి, రామ్మోహన్, ఆచార్య వాసుదేవ, తదితర పెద్దలు, భక్తులు, నాటక ప్రియులు పాల్గొని విజయవంతం చేశారని మూర్తి తెలియజేశారు.

# ఢిల్లీలో కాషాయం రెపరెపలు

బిఎన్ రెడ్డినగర్‌లో బిజెపి సంబురాలు

కార్యకర్తలు, కాలనీల వాసులకు మిఠాయిలు తినిపించి టపాసులు పేల్చిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో బి.ఎన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ చౌరస్తాలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ జిహెచ్‌ఎమ్‌సి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోఢీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ సందర్భంగా చౌరస్తాలో టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, నందకిషోర్, రవిశంకర్, మహేష్‌గౌడ్, చందు, చిన్నా యాదవ్, రామ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, కాంతారావు, మహేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్, రాము, విజయ్, మురళి, కిషోర్, పవన్‌కుమార్‌రెడ్డి, గౌరీశంకర్, సురేష్, సుధీర్, సందీప్, భార్గవ్‌తేజ, భాను,దుర్గాప్రసాద్, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న గంజాయి పట్టివేత

★ గంజాయిని తరలిస్తున్న లేడీ డాన్ తోపాటు మరో ఇద్దరు అరెస్ట్

★ రూ. 8.50 లక్షల గంజాయి, కారు స్వాధీనం..



హయత్ నగర్, మేజర్ న్యూస్: కారులో తరలిస్తున్న గంజాయి, లేడీ డాన్ తో పాటు మరో ఇద్దరి వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసులు వివరాలు వెల్లడించారు. కుటుంబ సభ్యులతో కలిసి కారులో ప్రయాణం చేస్తున్నట్లుగా చిత్రికరించి ఎవ్వరికి అనుమానం రాకుండా కారు వెనుక సీటు కింది భాగంలో ప్రత్యేక అరలు చేసి అందులో 14 కేజీల గంజాయిని ప్యాకెట్లును అమర్చి, ఒరిస్సా మాల్కాన్గిరి జగ్గల్దేవపూర్ నుంచి కారులో హైదరాబాద్కు తీసుక వస్తున్న గంజాయిని ఎక్సైజ్ ఎస్టీఎఫ్ సీఐ నాగరాజు టీమ్, హయత్నగర్ ఎక్సైజ్ పోలీస్ పరిధిలో శుక్రవారం పట్టుకున్నారు. కారులో గంజాయిని అక్రమం రవాణ చేసే లేడీ డాన్ సునీతా దాస్ జగ్గల్దేవ్పూర్ నుంచి హైదరాబాద్కు తన కారులో గంజాయిని తీసుకవచ్చి ధూల్పేట్లోని ఒక వ్యాపారీకి గంజాయి ఇవ్వడానికి తీసుక వస్తున్నామని నిందితులు విచారణ అంగీకరించారు. ఈ కేసులో లేడీడాన్ సునీతాదాస్తోపాటు కారు డ్రైవర్ ఇస్తియాఖురేషి, కంకన్ సన అనే వ్యక్తులను అరెస్టు చేశారు. గంజాయి రవాణకు వినియోగించిన కారు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 3.50 లక్షలు, కారు మరో రూ.5 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీమ్లో ఎస్సై జ్యోతితోపాటు సిబ్బంది ఉన్నారు. గంజాయితోపాటు నిందితులను హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కు అప్పగించారు. గంజాయిని పట్టుకున్న టీమ్ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డెరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్, డీఎస్పీ తిరుపతి యాదవ్ అభినందించారు.

# హయత్‌నగర్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం

## నారాయణ పాఠశాలల విద్యార్థులు




**హయత్ నగర్, మేజర్ న్యూస్:** రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ నారాయణ విద్యాసంస్థల కీర్తి ప్రతిష్ఠలను విశ్వవ్యాప్తంగా పెంపొందిస్తున్నారు. 2024 లో లైవ్ ఇన్ ఎ హెల్త్ స్పేస్ డిజైన్ పోటీలు ప్రపంచవ్యాప్తంగా నిర్వగహించగా, అందులో బంగ్లాదేశ్, బల్గేరియా, కెనడా, ఐస్లాండ్, ఇండియా ఇండోనేషియా, పాకిస్తాన్, పెరూ, రోమేనియా, టర్కి, యునైటెడ్ స్టేట్స్, వంటి 11 దేశాలకు చెందిన 9,028 మంది విద్యార్థులు పాల్గొనేందుకు 1641 ఎంట్రీలలో రావడం జరిగింది. ఈ పోటీల్లో సృాఎజనాత్మకత వినూత్న పని ఎన్.ఎస్.ఎస్.ఎ (నాసా) ప్రాజెక్టులో హయత్ నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ 8 వ తరగతి లార్జ్ గ్రూప్ విద్యార్థులు డి. లక్ష్మి ప్రణతి, వర్షన్, చిత్ర ఎన్, హర్షిత్, జి.రిషి–సింగ్, వి. వి. చంద్రబోస్, జి.గౌతమ్ రెడ్డి, జె. సాయి చరన్, స్వాస్థ్య ప్రాజెక్టు పేరుతో, డి.లక్ష్మిల ప్రనతి అంతరిక్ష పోషణ్ అనే ప్రాజెక్టును రూపొందించారు. ఇందుకుగాను నారాయణ పాఠశాల విద్యార్థులకు 2024 లైవ్ ఇన్ ఏ హెత్తి స్పేస్ డిజైన్ పోటీల్లో ద్వితీయ బహుమతిని సాధించారు. ఏడవ తరగతిన చెందిన విద్యార్థులు వి. క్రిశాల్ రెడ్డి, వి.రిషన్ రెడ్డి , వి. రిచి రెడ్డి, ఎం. అక్షిత, జి. మాన్విత పి. మోక్షిత సాయి, కె. మానస్వి చంద్రుడు ప్రాజెక్టు పేరుతో సృాఎజనాత్మకత వినూత్న కార్యక్రమం ఎన్.ఎస్. ఎస (నాసా) ప్రాజెక్టులో అత్యద్భుత ప్రతిభ కనబరచి 11 దేశాల నుండి వచ్చిన విద్యార్థుల నుండి పోటీ తట్టుకొని నిలిచి ద్వితీయ బహుమతి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను జి.ఎంగోపాల్ రెడ్డి , ఎ.జి.యం రవీందబ్రాబు, శివరంజనిఆర్ అండ్ డి, సృాఎజన్ కో ఆర్డినటర్, నారాయణ స్కూల్ ప్రిన్సిఫాల్ లావణ్య విద్యార్థులను ఘనంగా సత్కరించి, అభినంధించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల హయత్నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, అకాడమిక్ డీన్ నాజిర్, తదితరులు పాల్గొన్నారు.




# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాండూరి కృష్ణమాచారి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డాక్టర్ కేవీ రమణాచారి 73వ జన్మదినాన్ని పురస్కరించుకొని అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కాండూరి కృాఎష్ణమాచారి వారి స్వగృాఎహమున కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కళారంగానికి వారొక మహా వృాఎక్షమని కొనియాడారు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు వారికి ఉన్న ఏకైక ఐ.ఏ.ఎస్. అధికారిగా కళ పోషణకు తన సర్వీసు కాలంలో ఎ నలేని సేవలు అందించాలని అన్నారు. అర్చకులు మరియు బ్రాహ్మణ బంధువులకి వారు పెద్దదిక్కగా ప్రస్తుతం నిలిచి ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

# బల్క్ సప్లైలో మై హోం ఇండస్ట్రీస్ మరో ముందడుగు

## అందుబాటులోకి భారీ ట్రక్కులు, ట్రైలర్స్
## వాహనాలను ప్రారంభించిన సంస్థ సీనియర్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ కె. విజయ్ వర్ధన్ రావు







హైదరాబాద్, మేజర్ న్యూస్: బల్క్ సప్లైలో మై హోం ఇండస్ట్రీస్ మరో ముందడుగు వేసింది. ఇందుకు ఉపయోగపడే భారీ ట్రక్కులు, ట్రైలర్స్ ను అందుబాటులోకి తెచ్చింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు శ్రీనగర్ లోని కంపెనీ కొత్త ప్లాంట్ లో వీటిని ప్రారంభించారు. సంస్థ సీనియర్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ కె. విజయ్ వర్ధన్ రావు ఈ వాహనాలను ఫ్లాగ్ ఆఫ్ చేశారు. 30 ఎం.టి కెపాసిటీ కలిగిన వంద 14 వీల్స్ ట్రక్కులు, బల్క్ 35 ఎం.టి సామర్థ్యమున్న వంద 16 వీల్స్ ట్రక్కులు అందులో ఉన్నాయి. అలాగే బల్క్ 41 ఎం.టి కెపాసిటీ కలిగిన 50 ట్రైలర్స్ ను కూడా ప్రారంభించారు. మై హోం ఇండస్ట్రీస్ అందించే సేవలను మరింత మెరుగుపర్చేందుకు.. మార్కెట్ లో ఈ సంస్థ స్థానం బలోపేతమయ్యేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. వినియోగదారులకు వేగంగా, సమయానుకూలంగా సప్లై చేయడంలో కీలకంగా మారనున్నాయి. మన దేశంలో లాజిస్టిక్ విభాగం శరవేగంగా అభివృాఎద్ధి చెందుతున్న తరుణంలో.. మౌలిక సదుపాయల కల్పనలో మై హోం ఇండస్ట్రీస్ తీసుకున్న ఈ చొరవ కీలకంగా మారనుంది. ఇక, దీని మాతృాఎ సంస్థ మై హోం గ్రూప్ హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పని చేస్తోంది. సిమెంట్,రియల్ ఎస్టేట్, కన్ స్ట్రక్షన్, పవర్, మీడియా, ఎడ్యుకేషన్ సెక్టార్లలో తనదైన ముద్ర వేసుకుంది. మూడు దశాబ్దాలకు పైగా అమూల్య మైన సేవలను అందిస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొంది. ఈ గ్రూప్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి.జాతీయ స్థాయిలో వివిధ విభాగాలు, ప్రాంతాల్లో మై హోం గ్రూప్ నకు కస్టమర్లు ఉన్నారు. ఉత్పత్తులు, సేవల్లో నాణ్యతతో పాటు వ్యాపార ప్రమాణాలను పాటించడంలో కచ్చితత్వం ఉండటం వల్ల మై హోం గ్రూప్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. విజనరీ, ఫిలాంత్రపిస్ట్ డాక్టర్ రామేశ్వర్ రావు జూపల్లి..ఈ సంస్థ వ్యవస్థాపకులు.. ఆయన దిశా నిర్దేశంలో సంస్థ ముందుకు దూసుకెళ్తోంది. ఇక,మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు జె. రంజిత్ రావు మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. ఆయన నేతృాఎత్వం లో సంస్థ శర వేగంగా అభివృాఎద్ధి చెందుతోంది.

# విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఈ నెల16న హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హయత్ నగర్ వినాయక్ నగర్ కాలనీ అధ్యక్షులు కళ్లెం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వినాయక నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ ని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కమ్యునిటీ హాల్‌ను కాలనీవాసులకు అప్పగించండి

## కాంగ్రెస్ నాయకులు ఆందోళన



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం కమ్యూనిటీహాల్‌ను కాలనీవాసులకు అప్పగించాలని శ్రీ వివేకానంద నగర్ కాలనీవాసులు ఆందోళనకు దిగారు. కాలనీ సంక్షేమ సంఘం కంటెస్టెడ్ ప్రెసిడెంట్, వి–టీమ్ అధ్యక్షుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి, అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొయినొద్దీన్ ఆధ్వర్యంలోఆందోళనకు దిగారు. కాలనీ వాసులు వార్డు కార్యాలయానికి వెళ్లి ప్రెసిడెంట్‌ను నిలదీశారు. కాలనీకి సంబంధించిన భవనంలో ఒక చిన్న రూమ్‌ను కాలనీ సంక్షేమ సంఘానికి ఎలా ఇస్తారని, కాలనీ సభ్యులు ఎలా అంగీకరిస్తారని మస్తాన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ ముదిరాజ్, ఆదినారాయణ, సుధాకర్ రెడ్డి, సతీష్‌రెడ్డి, దామోదర్, కృష్ణ, సతీశ్, నరేంద్ర, ఉపేందర్, సురేశ్ పాటిల్, అనిల్, సత్యనారాయణ, సుదాకర్ రెడ్డి, సతీష్ రెడ్డి, దామోదర్, కృష్ణ, సతీష్, నరేంద్ర, ఉపేందర్, సురేష్ పాటిల్, అనిల్, సత్యనారాయణ, బొంతరవి తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్.. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మహమ్మద్ అజారుద్దీన్ పుట్టిన రోజును పురస్కరించుకొని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి శనివారం ఆయన నివాసంలో అజారుద్దీన్‌ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ కమ్యూనిటీ హాల్ లో బొడిగె బాలయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ ఓపెన్ చెసి చాంపియన్ షిప్ పోటీలను శనివారం చైర్మన్ బొడిగ రవి,అధ్యక్షులు బొడిగ రాజు గౌడ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బూడిద శ్రావణ్ కుమార్ గౌడ్,సీనియర్ సిటిజెన్ వర్రపసాద్,బాలబాలికలు పాల్గొన్నారు.

# అజారుద్దీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ జన్మదినమును పురస్కరించుకొని ఎర్రగడ్డ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభర్థి మోసిన్ ఖురేషి , రహ్మత్‌నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భవాని శంకర్ , సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణ కుమార్ శనివారం ఆయన నివాసంలో అజారుద్దీన్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు మహమ్మద్ ఖజా పాష , హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బోరు పంపు విరాళం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ గుడి నిర్మాణం కోసం హయత్ నగర్ వాస్తవ్యులు పాండాల శ్రీధర్ గౌడ్, కుటుంబ సభ్యులు శనివారం బోరు పంపు విరాళంగా అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కృాఎప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, అమ్మవారిని ప్రార్థిస్తున్నామని హయత్నగర్ గుడి కమిటీ సభ్యులు తెలిపారు.




కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్నచర్లపల్లి,ఐజీ కాలనీ,శివసాయినగర్ కాలనీలో స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కాలనీ వాసులతో చర్చించి కాలనీ సమస్యలను తెలుసుకున్నారు.ఆనంతరం కాలనీలో కొత్త విధీ ధీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,మహిళలు పాల్గోన్నారు.

# సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన సూపరింటెండెంట్ డా. బెజ్జంశెట్టి నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః"సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బెజ్జంశెట్టి నాగేందర్ లాంఛనంగా సూర్య క్యాలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక అధికంగా బడుగు,బలహీన వర్గాల సమస్యలపై ప్రత్యేకంగా దినపత్రికలో ప్రత్యేక కథనాలను ప్రచురించి, బడుగు,బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ఎంతో అభినందనీయమన్నారు. పత్రికలు అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా పనిచేస్తుంటాయని, సూర్య దినపత్రిక యాజమాన్యంకూడ ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా కథనాలు ప్రచురించేదిశగా పయనించడం ఎంతో అభినందనీయమన్నారు. సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన వారిలో ఆర్థోపెడిక్ సర్జరీ ప్రొఫెసర్ డా. రవీందర్,ఆఫీస్ సూపరింటెండెంట్ విజయానంద్,ఆఫీస్ కార్యాలయ సిబ్బంది రమేష్, శ్రీలతలు ఉన్నారు.

# బీజేపీ సంబురాలు






హయత్ నగర్, మేజర్ న్యూస్: డిల్లీలో బీజేపీ పార్టీ గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి చౌరస్తా నుండి జాతీయ రహదారి మీదుగా ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు పారంద సాయి ఆధ్వర్యంలో కుంట్లూరు రోడ్డు నుండి ప్రగతి నగర్ కాలనీ,ప్రియదర్శిని కాలనీ, సి ఎస్ ఆర్ కాలనీ, వరద నగర్ ఆకాష్ నగర్, వీరన్న గుట్ట, అంజలి రెసిడెన్సి,స్వాతి రెసిడెన్సీ నుండి పుల్లారెడ్డి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించుకుని బాణాసంచాలు కాల్చి మిఠాయిలు తినిపించుకొని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ రావు,ఎల్లారెడ్డి, మోహన్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,కడారి యాదగిరి, శ్యాంసుందర్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,సోమనాథ్, %దీ%.నరసింహుడు,రాధాకృష్ణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాధవ్ రెడ్డి,రఘు రామ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, జయ తేజ,సంజీవ రెడ్డి,సతి రెడ్డి,రత్నాకర్ రెడ్డి మరయు బీజేపీ అభిమానులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఓటర్లకు కృతజ్ఞతలు : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఢిల్లీలో బీజేపీ గెలుపు కుహనా లౌకిక వాద పార్టీలకు చెంపపెట్టు అని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ అన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఢిల్లీ ఎన్నికల ఫలితాలు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్ని దుష్ప్రచా రాలు చేసినా, దేశ వ్యతిరేక శక్తులతో చెయ్యి కలిపినా ఆప్, కాంగ్రెస్ లను ఢిల్లీ ప్రజలు తిరస్కరించార న్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని డబల్ ఇంజన్ సర్కార్ నినాదానికే దేశ రాజధాని ప్రజలు జై కొట్టారని తెలిపారు. మరో వైపు కాంగ్రెస్ స్థానిక పార్టీలతో కలవక పోవడం వల్లే బీజేపీ గెలిచిందని కేటీఆర్ అనడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. బిఆర్ఎస్ తో కాంగ్రెస్ జత కట్టనుందని కేటీఆర్ చెప్పకనే చెపుతున్నట్లుం దన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ లో సైతం త్వరలో జరగబోయ ఎమ్మెల్సీ, గ్రామపంచా యతీ, జీహెచ్ఎంసీ ఎన్నికలలో బీజేపీ విజయదుంధబీ మోగిస్తుందని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకలలో చేర్చండి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్
అవిజె జేమ్స్ శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్పందించి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వంతో చర్చించి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకాలలో పొందుపరచడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ యేసు రత్నం, ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ అమర్ బాబు, హెచ్ ఎ యల్. సత్తయ్య, జి జె రత్నం తదితరులు పాల్గొన్నారు

# మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని మహిళలు సమాజంలో రాణించాలి

▶▶ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు ఎన్.జయంతి రావు ▶▶ తాండూరులో తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించిన కుమ్మర సంఘం ప్రతినిధులు





తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 08):తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని మహిళలు సమాజంలో రాణించాలని రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు ఎన్.జయంతి రావు తెలిపారు.శనివారం ఆయన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామంలోని రైతు వేదిక సమీపంలో తాండూరు కుమ్మరి సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన కవయిత్రి మొల్ల విగ్రహాన్ని కుమ్మరి సంఘం ప్రతినిధులు,నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలుగువారికి చదవడానికి వీలులేని రామాయణాన్ని సరళమైన భాషలో రచించిన కవయిత్రి మొల్ల అని, రామాయణాన్ని కేవలం ఐదు రోజుల్లో రచించడం ఆమె విజ్ఞానానికి నిదర్శనమన్నారు.ఆరు కాండాలు, 871 పద్యాలతో కూడిన రామాయణాన్ని కేవలం ఐదు రోజుల్లో రచించడం ఆమె విజ్ఞానానికి నిదర్శనమన్నారు. రామాయణం అందరికీ ఆదర్శం, ఆచరణీయమని అన్నారు. కవయిత్రి మొల్ల సమాజ శ్రేయస్సు కోసం ఎంతో పాటుపడ్డారని తెలిపారు.2017లోనే కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ ఆవిష్కరించి మొల్ల మాంబను గౌరవించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మొల్ల జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.తాండూరులో మొల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యావాదలు తెలుపుతున్నట్లు తాండూరు కుమ్మరి సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్,బీసీ సమాజ్ ఫౌండర్ సూర్యరావు, మాజీ సర్పంచ్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాంతప్ప, మల్కాజ్గిరి దయానంద్, నిమ్మలూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాజాలింగం, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మారుతి, నారాయణ,తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మరి పాండు,ప్రధాన కార్యదర్శి కుమ్మరి అనంతయ్య, సభ్యులు లక్ష్మణ్, బలప్ప విఠల్, విశ్వనాద్, వెంకట్, దస్తప్ప, నరేష్, వివిధ జిల్లాల నుండి వచ్చిన కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్లను ఘనంగా సత్కరించిన శిల్పానగర్ కాలనీ సాయి శిల్ప అపార్ట్‌మెంట్ ప్రతినిధులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃనాగారం ఈ.సి.ఐ.ఎల్.లోని శిల్పానగర్ కాలనీలోని సాయి శిల్ప అపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లకు అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు చింతల మురళి,రాజశేఖర్‌రెడ్డి,శశీ,రవి ప్రసాద్,మల్లారెడ్డి,అరుణ్,సుభాష్‌లు మాట్లాడుతూ గత ఐదేళ్ళపాటు కాలనీకి అనంతరెడ్డి,సబితా ఆంజనేయులు గౌడ్‌లు చేసిన సేవలు ఎంతో ఆమోఘమని,వారి మేలును తమ కాలనీవాసులు ఏప్పటికి మర్చిపోరని,తమ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి, కాలనీ రూపురేఖలను పూర్తిగా మార్చి వేయడంలో వారు అందించిన సేవలు ఎంతో మర్చిపోలేనివన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా కాలనీ తరపున మాజీ కౌన్సిలర్లను శాలువాకప్పి పూలబోకే అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం అనంతరెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్‌లు మాట్లాడుతూ తాము పదవులకోసం రాలేదని, పదవిలో ఉన్న లేకున్నా తాము ఏప్పటికి ప్రజలమధ్యే ఉండి,వారికి అండగా నిలుస్తామని, తమమీద ఎంతో నమ్మకంఉంచి,కౌన్సిలర్లగా ఏన్నుకున్నందుకు కాలనీవాసులందరు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు.

# ఇండస్ట్రీయల్ కారిడార్‌కు అధికారుల భూ సర్వే

కొడంగల్, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హకీంపేట్, పోలెపల్లి, లగచర్ల, రోటిబండ, ఆర్‌బీ తండాల పరిధిలో ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం 1177 ఎకరాల 35 గుంటల భూ సేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయా గ్రామాల పరిధిలో 532 ఎకరాల 81 గుంటలు అసైన్డ్, 643 ఎకరాల 34 గుంటలు పట్టా భూములను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా గ్రామాల పరిధిలో 632 ఎకరాల 81 గుంటలు అసైన్డ్ భూముల్లో అధికారులు సర్వే నిర్వహించి రైతుల నుంచి సేకరించారు. శనివారం హకీంపేట్ శివారులో 246 సర్వే నెంబరు మినహా 237, 238, 239, 240, 241, 242, 243, 244, 245, 246, 247, 248, 249, 250, 251 సర్వే నెంబర్‌లలో 114 మంది పట్టాదారులకు సంబంధించిన 146 ఎకరాల 34 గుంటల భూములను సర్వే నిర్వహించారు. రెవెన్యూ, పోలీసులు నాలుగు బృందాలుగా రైతుల పొలాల దగ్గరికి వెళ్లగా హద్దులను చూపించేందుకు రైతులు రాలేదు. అధికారులు ఆయా సర్వే నెంబర్‌ల దగ్గర హద్దులను గుర్తించి భూ సర్వే నిర్వహించారు. అంగీకారం తెలిపిన 18 మంది పట్టాదారులకు సంబంధించిన 13 ఎకరాల 18 గుంటల భూముల్లో రైతులు హద్దులను అధికారులకు చూపించారు. 146 ఎకరాల 34 గుంటల భూ సర్వే ప్రశాంతంగా పూర్తి చేసినట్లు దుద్యాల తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.

## సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బి. కృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః
"సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను దేవాదాయ శాఖ హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ కమ్ బల్కంపేట దేవాలయ ఏగ్జిక్యూటీవ్ ఆఫీసర్ బొల్లంపల్లి కృష్ణ లాంఛనంగా శనివారం బల్కంపేట దేవాలయంలోగల తన ఛాంబర్‌లో లాంఛనంగా సూర్య దిన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం బి.కృష్ణ మాట్లాడుతూ సూర్య దినపత్రిక అధికంగా బడుగు,బలహీన వర్గాల సమస్యలపై ఎంతో పోరాటంచేయడంవల్లనే, ఈ దినపత్రికకు బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచే దిన పత్రికగా ఎంతో పేరును సంపాదించుకుందన్నారు.

------------------------------------------